వాయిస్ ఆఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

VOICE OF PRAJALU

TGTEL/25/A2649

తెలుగు దినపత్రిక

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, మార్చి 24, 2026

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## రైలు ప్రమాదాలకు 'కవచ్' అడ్డుకట్ట... కీలక మార్గంలో సేవలు ప్రారంభం




రైలు ప్రయాణాన్ని మరింత సురక్షితంగా, వేగవంతంగా మార్చే దిశగా భారతీయ రైల్వే కీలక ముందడుగు వేసింది. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఢిల్లీ-హౌరా కారిడార్‌లోని ప్రయాగ్‌రాజ్-కాన్పూర్ సెక్షన్‌లో స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'కవచ్' ఆటోమేటిక్ రైలు భద్రతా వ్యవస్థను సోమవారం విజయవంతంగా ప్రారంభించినట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రయాగ్‌రాజ్, కాన్పూర్ మధ్య సుమారు 190 కిలోమీటర్ల మార్గంలో ఈ వ్యవస్థను యాక్టివేట్ చేశారు. రైలు నంబర్ 14163 ద్వారా ఈ వ్యవస్థను అమలులోకి తీసుకురాగా, జనరల్ మేనేజర్ స్వయంగా సుబేదార్‌గంజ్ నుంచి మనౌరీ స్టేషన్ వరకు ఫుట్‌ప్లేట్ తనిఖీ నిర్వహించి పనితీరును సమీక్షించారు. డివిజనల్, హెడ్ క్వార్టర్స్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో అన్నీ 'గాలి మాటలు'...

# వాస్తవాలకు దూరం!



స్వచ్ఛత, స్పష్టత, విశ్వసనీయత కనిపించలేదు: హరీశ్

హామీలకు అరకొర నిధులు.. మేనిఫెస్టోను మర్చిపోయారు

రైతు రుణమాఫీ అమలు కాలేదన్న ఆరోపణ..

బోనస్ 'బోగస్'గా మారిందని వ్యాఖ్య

నిరుద్యోగులకు దక్కింది నిరాశే.. జాబ్ క్యాలెండర్ గల్లంతు

సంక్షేమ పథకాల అమలులో తీవ్ర లోపాలు..

యువత, మహిళలకు న్యాయం లేదని విమర్శ

హైదరాబాద్ : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉప నేత హరీశ్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. బడ్జెట్‌లో స్వచ్ఛత, స్పష్టత, విశ్వసనీయత పూర్తిగా లోపించాయని, ఇది వాస్తవాల కంటే 'అవాస్తవాల కోట'లా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన భారీ హామీలకు సరిపడా నిధులు కేటాయించలేదని, ప్రజలను మోసం చేసే విధంగా బడ్జెట్‌ను రూపొందించారని ఆరోపించారు. రైతుల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు మండిపడ్డారు. రైతు రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని, రైతు పరిస్థితి మరింత దారుణంగా మారిందని అన్నారు. 'అభయహస్తం' పేరుతో వచ్చిన పథకాలు రైతుల పాలిట 'భస్మాసుర హస్తం'గా మారాయని విమర్శించారు. గతంలో కరోనా కష్టకాలంలో కూడా రైతుబంధు అమలు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుతం రైతులకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని పేర్కొన్నారు. పంటల బీమా ప్రస్తావన లేకపోవడం, బోనస్ చెల్లింపులు నిలిచిపోవడం వంటి అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. నిరుద్యోగుల సమస్యలపై కూడా ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్‌లో దాని గురించి ప్రస్తావించకపోవడం దురదృష్టకరమన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీ అమలు కాలేదని, నిరుద్యోగులకు ఉపాధి కాకుండా నిరాశ మాత్రమే దక్కిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులపై ఒత్తిడి, నిర్లక్ష్యం పెరిగిందని ఆరోపించారు. యువత, మహిళల కోసం ప్రకటించిన పథకాలు కూడా అమలులో విఫలమయ్యాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. 'రాజీవ్ యువ వికాసం' వంటి పథకాలకు నిధులు కేటాయించినప్పటికీ, వాటి ప్రయోజనాలు లబ్ధిదారులకు చేరలేదన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాల విషయంలో కూడా ప్రభుత్వం మాట తప్పిందని ఆరోపించారు. ఇచ్చిన హామీలకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను బయటపెట్టాలని, లేకపోతే మహిళలకు క్షమాపణ చెప్పాలని

(మిగతా 2వ పేజీలో)

## ప్రజలకు ఎటువంటి

# నష్టం ఉండదు

మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు సీఎం రేవంత్ భరోసా

మెరుగైన వసతులతో పునరావాసం.. ఎవరినీ నిరాశ్రయులను చేయం

అపోహలు నమ్మొద్దు.. రాజకీయాల కోసం ప్రజలను రెచ్చగొట్టొద్దు

సూచనలు ఇస్తే స్వాగతం.. అవసరమైతే కేబినెట్ సబ్ కమిటీ

మూసీ ప్రక్షాళన తప్పనిసరి.. కాలుష్యం ప్రజల ఆరోగ్యానికి ముప్పు

హైదరాబాద్ అభివృద్ధికి సమగ్ర రోడ్‌మ్యాప్.. మెట్రో విస్తరణ, కారిడార్లు

ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం.. అండర్‌పాస్, ఎలివేటెడ్ ప్రాజెక్టులు

హైదరాబాద్ : మూసీ పరీవాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలెవ్వరికీ నష్టం జరగదని, ఎవరినీ నిరాశ్రయులను చేయబోమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రాజెక్టు అమలు సమయంలో ప్రభావితులైన వారికి సముచిత పునరావాసం కల్పించి, మెరుగైన వసతులతో తరలిస్తామని హామీ ఇచ్చారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు సృష్టిస్తున్న అపోహలను ప్రజలు నమ్మవద్దని, రెచ్చగొట్టే ప్రయత్నాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మూసీ ప్రాజెక్టును ఆపాలని కాకుండా, దాన్ని మెరుగ్గా అమలు చేసే దిశగా సూచనలు ఇవ్వాలని సీఎం కోరారు. అవసరమైతే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ప్రతి సూచనను 100 శాతం అమలు చేస్తామని స్పష్టం చేశారు. మూసీ నది కాలుష్యం తీవ్రమైందని, నల్లగొండ జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు చూస్తే ప్రక్షాళన అవసరం ఎంత ఉందో

(మిగతా 2వ పేజీలో)





## పశ్చిమాసియా యుద్ధం.. భారత్‌కు పెను సవాళ్లు

లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రకటన

గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు.. అప్రమత్తంగా కేంద్రం

భద్రతకు ప్రాధాన్యం.. వేల మంది స్వదేశానికి తరలింపు

ముడి చమురు, వాణిజ్యంపై ప్రభావం.. ఆర్థిక వ్యవస్థకు సవాళ్లు

ఎల్పీజీ కొరత లేకుండా చర్యలు.. సరఫరాపై ప్రత్యేక దృష్టి

ఇంధన దిగుమతుల విస్తరణ.. వ్యూహాత్మక నిల్వల పెంపు

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం భారత్‌కు అనేక సవాళ్లను తీసుకొచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. లోక్‌సభలో మాట్లాడిన ఆయన, గల్ఫ్ దేశాల్లో పరిస్థితులు ఆందోళనకరంగా మారుతున్నాయని చెప్పారు. ఈ పరిణామాలను కేంద్ర ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని, అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకొస్తున్నామని తెలిపారు. ఎల్పీజీ సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పశ్చిమాసియా సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై

(మిగతా 2వ పేజీలో)



## ఇరాన్‌తో చర్చలు.. 5 రోజులు దాడులకు విరామం: ట్రంప్

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తాత్కాలిక ఉపశమనం

దాడులు వాయిదా వేయాలని సైన్యానికి ఆదేశం

ఇంధన కేంద్రాలపై దాడులు 5 రోజులు నిలిపివేత

చమురు మార్కెట్లలో భారీ పతనం..

'ట్రంప్ వెనక్కి తగ్గారు' అంటూ ఇరాన్ వ్యాఖ్యలు



## ఫార్ములా ఈ-కార్ కేసులో

# ఛార్జిషీటు దాఖలు

ఏ1గా కేటీఆర్, ఏ2గా అర్వింద్ కుమార్

55 కోట్ల నష్టం జరిగిందని కేసు నమోదు

కేటీఆర్ ఆదేశాలతోనే నిధుల విడుదల: అర్వింద్ కుమార్ వాంగ్మూలం



## సన్న బియ్యానికి

# బోనస్ తప్పదు

రైతులకు అండగా నిలుస్తాం: మంత్రి ఉత్తమ్

ధాన్యం కొనుగోళ్లలో రికార్డు.. 72 లక్షల టన్నులు సేకరణ

ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్న భరోసా

రబీ సీజన్‌లోనూ పూర్తి స్థాయి కొనుగోళ్లు

## అసెంబ్లీ ముట్టడిలో ఉద్రిక్తత..

# బీజేపీ నేతల అరెస్టు

ఆటోలో అసెంబ్లీకి చేరుకున్న రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

దూసుకొచ్చిన కార్యకర్తలు.. నినాదాలతో మార్మోగిన పరిసరాలు

బారికేడ్లు దాటేందుకు యత్నం.. పోలీసులతో తోపులాట

కార్యకర్తల అరెస్ట్.. మహిళలు, యువమోర్చా నేతలూ అదుపులో

ముందస్తు బందోబస్తు.. ఇళ్ల వద్దనే పలువురు నేతలకు హౌస్ అరెస్ట్‌లు

ఆరు గ్యారంటీల అమలుపై నిరసన.. 'చలో అసెంబ్లీ' పిలుపు

మోసపూరిత సర్కార్‌పై పోరాటం కొనసాగుతుందని బీజేపీ హెచ్చరిక

హైదరాబాద్ : రాష్ట్ర బీజేపీ పిలుపునిచ్చిన 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున అసెంబ్లీ వైపు దూసుకెళ్లే ప్రయత్నం చేయడంతో పోలీసులతో తోపులాట చోటుచేసుకుంది. పోలీసులు భారీగా మోహరించి నిరసనకారులను అడ్డుకోవడంతో ఉదయం నుంచి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసుల కళ్లకు గంతలు కట్టినట్టుగా ఆటోలో అసెంబ్లీ ప్రధాన గేటు వద్దకు చేరుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ఇతర నేతలతో కలిసి అక్కడే నిరసన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో నాంపల్లి పరిసర ప్రాంతాల నుంచి బ్యాచ్‌లుగా చేరుకున్న కార్యకర్తలు 'ఆరు గ్యారంటీలు ఎక్కడ' అంటూ నినాదాలు చేస్తూ అసెంబ్లీ వైపు కదిలారు. బారికేడ్లు దాటేందుకు ప్రయత్నించగా

(మిగతా 2వ పేజీలో)






## క్యూనెట్ మోసం బట్టబయలు..

# 32మంది అరెస్టు

3 రాష్ట్రాల్లో సోదాలు.. సీసీఎస్ భారీ ఆపరేషన్

30 బృందాలతో దాడులు.. కీలక నిందితుల పట్టివేత

ఐటీ ఉద్యోగులే ఎక్కువగా నిందితుల్లో ఉండటం విశేషం

ఒప్పంద పత్రాలు, లాప్‌టాప్‌లు స్వాధీనం

రూ.75 లక్షల మోసం బయటపడినట్లు పోలీసులు వెల్లడి

మరికొంతమందికి గాలింపు.. విచారణ కొనసాగింపు

వాయిస్ టుడే

మంగళవారం, మార్చి 24, 2026

# ప్రజలకు ఎటువంటి నష్టం ఉండదు

అర్థమవుతుందని సీఎం పేర్కొన్నారు. జంతువుల అవశేషాలు, మురుగు, కాలుష్యంతో నది నీళ్లు ప్రమాదకరంగా మారాయని, అది పంటలపై, భూగర్భ జలాలపై, పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని వివరించారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం గోదావరి జలాలను మూసీలోకి తీసుకురావాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. బఫర్ జోన్ అంశంపై మాట్లాడుతూ, గతంలో 9 మీటర్లుగా ఉన్న పరిమితిని 50 మీటర్లకు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. దాని ప్రకారం కొన్ని నిర్మాణాలు సమస్యల్లో పడే అవకాశముందని, ముందుగానే ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. అవసరమైతే భూములకు నష్టపరిహారం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేస్తామని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని సీఎం తెలిపారు. 'తెలంగాణ రైజింగ్ 2047' దృష్టితో నగరాన్ని క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా విభజించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను నగర బయటకు తరలించి, నివాసయోగ్యమైన నగరంగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఒకే విధమైన పరిపాలన కోసం కొత్త మున్సిపల్ కార్పొరేషన్లు, పోలీసు కమిషనరేట్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మెట్రో రైల్వే విస్తరణపై మాట్లాడుతూ, గతంలో నిలిచిపోయిన ప్రాజెక్టును ప్రభుత్వం తిరిగి చేపడుతోందన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకుని, నాగోల్ నుంచి ఎయిర్‌పోర్టు, గౌలిగూడ నుంచి చాంద్రాయణగుట్ట, రాయిదుర్గం నుంచి నియోపోలీస్ వరకు మొత్తం 76 కిలోమీటర్ల మేర విస్తరించనున్నట్లు వివరించారు. దీనికి కేంద్రం కూడా సహకరిస్తోందన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లు, సర్ఫేస్ రోడ్లు అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. హిమాయత్‌సాగర్ నుంచి గౌరెల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం ద్వారా నగర రద్దీ తగ్గుతుందని తెలిపారు. అలాగే బేగంపేట ఎయిర్‌పోర్ట్ రన్‌వే కింద అండర్‌పాస్ రోడ్డు



నిర్మాణం దేశంలోనే ప్రత్యేకమని పేర్కొన్నారు. ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించి ప్రజల ప్రాణాలను రక్షించడమే లక్ష్యమని, వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయిస్తామని సీఎం చెప్పారు. మల్టీ లెవల్ పార్కింగ్ వ్యవస్థలను కూడా ప్రవేశపెడుతూ నగర ట్రాఫిక్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హైదరాబాద్‌ను అద్భుత నగరంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## అసెంబ్లీ ముట్టడిలో ఉద్రిక్తత..

# బీజేపీ నేతల అరెస్టు

పోలీసులు అడ్డుకున్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన బీజేపీ కార్యకర్తలు, నేతలు అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించడంతో పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేపట్టారు. మొత్తం 800 మందికి పైగా కార్యకర్తలు, సుమారు 50 మంది మహిళలు, యువమోర్చా కార్యకర్తలను అదుపులోకి తీసుకుని నగరంలోని తొమ్మిది పోలీస్ స్టేషన్లకు తరలించారు. రాంచందర్‌రావుతో పాటు పలువురు కీలక నేతలను అరెస్ట్ చేసి పంజగుట్ట పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి అనంతరం సాయంత్రం విడుదల చేశారు. అరెస్టులు కొనసాగుతూనే ఉండగా, ఐదు నుంచి పది మంది చొప్పున చిన్న చిన్న గుంపులుగా ఆటోలు, క్యాబ్‌లు ఉపయోగించి అసెంబ్లీ సమీపానికి చేరుకునే ప్రయత్నాలు కొనసాగాయి. వారిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు పలువురు నేతలను వారి ఇళ్ల వద్దే హౌస్ అరెస్ట్ చేసి నిరసనను అణచివేయడానికి పోలీసులు చర్యలు చేపట్టారు. అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో ముందస్తు సమాచారం అందుకున్న పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటల నుంచి పలు దఫాలుగా కార్యకర్తలు చేరుకోవడంతో ఎక్కడికక్కడ నిరసనలు, అరెస్టులు కొనసాగాయి. అరెస్టయిన వారిలో పలు కీలక నేతలు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ, ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇకపై మరింత తీవ్రంగా నిలదీస్తామని హెచ్చరించారు. ప్రజావ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు.

# పశ్చిమాసియా యుద్ధం.. భారత్‌కు పెను సవాళ్లు



తీవ్ర ప్రభావం చూపుతోందని ప్రధాని పేర్కొన్నారు. ముఖ్యంగా భారత్‌కు ముడి చమురు, వాయువు ఎక్కువగా గల్ఫ్ దేశాల నుంచే వస్తున్న నేపథ్యంలో ఈ యుద్ధం ప్రభావం మరింతగా ఉంటుందని అన్నారు. వాణిజ్య రవాణా కూడా అంతరాయం ఎదుర్కొంటోందని తెలిపారు. ఆ ప్రాంతంలో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారని, నౌకాయాన రంగంలో కూడా అనేక మంది భారతీయులు పనిచేస్తున్నారని చెప్పారు. వారికి అవసరమైన సహాయం అందించేందుకు భారత దౌత్య కార్యాలయాలు నిరంతరం కృషి చేస్తున్నాయని వెల్లడించారు. భారతీయుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రధాని స్పష్టం చేశారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి లక్షలాది మంది భారతీయులు స్వదేశానికి చేరుకున్నారని తెలిపారు. విద్యార్థులను కూడా సురక్షితంగా తరలించే చర్యలు చేపట్టామని చెప్పారు. యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో పరీక్షల నిర్వహణపై కూడా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఇంధన అవసరాల విషయంలో కేంద్రం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. దేశీయంగా ఎల్పీజీ ఉత్పత్తిని పెంచుతున్నామని, పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా కొనసాగేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాదారులతో సంప్రదింపులు కొనసాగుతున్నాయని, ఇంధన దిగుమతుల కోసం దేశాల సంఖ్యను గణనీయంగా పెంచినట్లు వివరించారు. వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను కూడా పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇథనాల్ వినియోగాన్ని పెంచడం ద్వారా ముడి చమురు దిగుమతులను తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నామని ప్రధాని చెప్పారు. ఈ సంక్షోభాన్ని ప్రభుత్వం, పరిశ్రమలు కలిసి ఎదుర్కోగలవని విశ్వాసం వ్యక్తం చేశారు. యూరియా, ఎరువుల విషయంలో రైతులకు అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. చివరగా, పశ్చిమాసియా సంక్షోభానికి శాంతియుత పరిష్కారం కోసం దౌత్య చర్చల మార్గాన్నే భారత్ ప్రోత్సహిస్తోందని ప్రధాని పునరుద్ఘాటించారు.

## బడ్జెట్‌లో అన్ని 'గాలి మాటలు'...

# వాస్తవాలకు దూరం!

డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం ప్రకటించిన పథకాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. సంక్షేమం పేరుతో ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం, వాస్తవంలో ఆ వర్గాల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించిందని హరీశ్‌రావు ఆరోపించారు. పూర్తి చేస్తామని చెప్పిన ప్రాజెక్టులు బడ్జెట్‌లో కన్పించకపోవడం, లక్షల ఎకరాల సాగునీటి లక్ష్యాలు భ్రమలుగా మారడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. మొత్తం మీద ఈ బడ్జెట్ ప్రజల ఆశలను నెరవేర్చలేకపోయిందని, పాలన గాడి తప్పిందని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## ఫార్ములా ఈ-కార్ కేసులో ఛార్జిషీటు దాఖలు

**ఏ1గా కేటీఆర్, ఏ2గా అర్వింద్ కుమార్**

**55 కోట్ల నష్టం జరిగిందని కేసు నమోదు**

### కేటీఆర్ ఆదేశాలతోనే నిధుల విడుదల: అర్వింద్ కుమార్ వాంగ్మూలం



హైదరాబాద్ : హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ-కార్ రేస్‌కు సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన అవినీతి నిరోధక శాఖ నాంపల్లి కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేసింది. ఇందులో ప్రముఖ నేత కేటీఆర్‌ను ప్రధాన నిందితుడిగా చేర్చింది. అలాగే ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్‌ను రెండో నిందితుడిగా పేర్కొంది. ఇక హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్‌రెడ్డి, స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు తదితరులను కూడా ఈ కేసులో నిందితులుగా చేర్చారు. విదేశీ సంస్థతో జరిగిన ఒప్పందంలో నిబంధనలను ఉల్లంఘిస్తూ నిధులు విడుదల చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. 2023లో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ-కార్ రేస్ కోసం విదేశీ సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు జరిపిన కారణంగా ప్రభుత్వానికి సుమారు రూ.55 కోట్ల నష్టం వాటిల్లినట్లు ఏసీబీ తన దర్యాప్తులో పేర్కొంది. ఈ నేపథ్యంలో కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. ఈ వ్యవహారంలో అప్పట్లో పురపాలక శాఖలో ఉన్న ఉన్నతాధికారిగా పనిచేసిన అర్వింద్ కుమార్ కీలక వాంగ్మూలం ఇచ్చారు. కేటీఆర్ ఆదేశాల మేరకే నిధులను విడుదల చేసినట్లు ఆయన లిఖితపూర్వకంగా ప్రభుత్వం ముందూ, దర్యాప్తు సంస్థ ముందూ వెల్లడించినట్లు సమాచారం. ఈ కేసులో ఛార్జిషీటు దాఖలవడంతో తదుపరి న్యాయపరమైన ప్రక్రియలపై ఉత్కంఠ నెలకొంది. విచారణలో మరిన్ని అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని భావిస్తున్నారు.

# ఇరాన్‌తో చర్చలు.. 5 రోజులు దాడులకు విరామం: ట్రంప్

**పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తాత్కాలిక ఉపశమనం**

**దాడులు వాయిదా వేయాలని సైన్యానికి ఆదేశం**

**ఇంధన కేంద్రాలపై దాడులు 5 రోజులు నిలిపివేత**

**చమురు మార్కెట్లలో భారీ పతనం..**

**'ట్రంప్ వెనక్కి తగ్గారు' అంటూ ఇరాన్ వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల మధ్య అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. హర్మూజ్ జలసంధిని తెరవాలంటూ ఇరాన్‌కు గడువు విధించిన నేపథ్యంలో, ప్రస్తుతం జరుగుతున్న చర్చల కారణంగా ఇరాన్‌పై దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. గత రెండు రోజులుగా ఇరాన్‌తో చర్చలు సానుకూలంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్‌లోని ఇంధన మౌలిక వసతులు, విద్యుత్ కేంద్రాలపై దాడులను ఐదు రోజులపాటు వాయిదా వేయాలని సైన్యానికి ఆదేశించినట్లు తెలిపారు. చర్చల ఫలితాల ఆధారంగా తదుపరి చర్యలు నిర్ణయిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రకటనతో అంతర్జాతీయ చమురు మార్కెట్లలో వెంటనే ప్రభావం కనిపించింది. ముడి చమురు ధరలు భారీగా పడిపోయాయి. ఒకే రోజులో గణనీయంగా తగ్గి, ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి తగ్గిన సంకేతాలు కనిపించాయి. మరోవైపు, ట్రంప్ ప్రకటనపై ఇరాన్ భిన్నంగా స్పందించింది.



తమ హెచ్చరికల కారణంగానే అమెరికా వెనక్కి తగ్గిందని ఇరాన్ ప్రభుత్వ ప్రసార మాధ్యమం పేర్కొంది. అయితే ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘేర్ గలీబాఫ్ మాత్రం అమెరికాతో ఎలాంటి చర్చలు జరగలేదని స్పష్టం చేశారు. మార్కెట్లను ప్రభావితం చేయడానికే తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా, తమ విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటే హర్మూజ్ జలసంధిని పూర్తిగా మూసివేస్తామని ఇరాన్ ఇప్పటికే హెచ్చరించింది. ఆ కేంద్రాల పునర్నిర్మాణం పూర్తయ్యే వరకు జలసంధిని తెరవబోమని తేల్చిచెప్పింది. అంతేకాకుండా ఇజ్రాయెల్ ఇంధన, సమాచార సాంకేతిక సదుపాయాలను కూడా లక్ష్యంగా చేసుకుంటామని ప్రకటించింది. మొత్తంగా, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తాత్కాలికంగా తగ్గే సూచనలు కనిపిస్తున్నప్పటికీ పరిస్థితి ఇంకా సున్నితంగానే ఉంది. చర్చల ఫలితాలపై భవిష్యత్ పరిణామాలు ఆధారపడి ఉండనున్నాయి.

# సన్న బియ్యానికి బోనస్ తప్పదు

**రైతులకు అండగా నిలుస్తాం: మంత్రి ఉత్తమ్**

**ధాన్యం కొనుగోళ్లలో రికార్డు.. 72 లక్షల టన్నులు సేకరణ**


**ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్న భరోసా**

**రబీ సీజన్‌లోనూ పూర్తి స్థాయి కొనుగోళ్లు**

**బియ్యం ఎగుమతుల్లో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు**

**గత ప్రభుత్వ బియ్యం కుంభకోణంపై విమర్శలు**

**అన్ని అక్రమాలపై దర్యాప్తు చేస్తామన్న మంత్రి**



హైదరాబాద్ : సన్న బియ్యానికి బోనస్ ఇవ్వడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. శాసనసభలో మాట్లాడిన ఆయన, రాష్ట్ర ప్రభుత్వం రైతుపక్షపాత విధానాలతో ముందుకు సాగుతోందని తెలిపారు. రైతుల నుంచి రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే 72 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించి, రైతులకు నగదు చెల్లింపులు పూర్తి చేసినట్లు మంత్రి వివరించారు. ఇంకా మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని, రబీ సీజన్‌లో ప్రతి గింజను సేకరించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కేంద్రం నుంచి నిధులు వచ్చినా రాకపోయినా, రైతులకు నష్టం కలగకుండా కొనుగోళ్లు కొనసాగిస్తామని చెప్పారు. తెలంగాణ బియ్యానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోందని మంత్రి తెలిపారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 86 లక్షల టన్నుల బియ్యం నిల్వ ఉన్నదని, వాటిని ఎగుమతి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సోనా మసూరి, బాస్మతి వంటి బియ్యాలకు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మంచి డిమాండ్ ఉందని వివరించారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి విమర్శలు చేశారు. ఆ ప్రభుత్వం హయాంలో బియ్యం కుంభకోణం జరిగిందని ఆరోపించారు. గత పాలనలో జరిగిన అన్ని అక్రమాలపై దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందని తెలిపారు. మొత్తంగా రైతులకు మేలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ధాన్యం కొనుగోళ్లు, బోనస్ చెల్లింపుల ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం అందించే లక్ష్యంతో ముందుకు సాగుతోందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పునరుద్ఘాటించారు.

# క్యూనెట్ మోసం బట్టబయలు.. 32మంది అరెస్టు

## 3 రాష్ట్రాల్లో సోదాలు.. సీసీఎస్ భారీ ఆపరేషన్

**30 బృందాలతో దాడులు.. కీలక నిందితుల పట్టివేత. ఐటీ ఉద్యోగులే ఎక్కువగా నిందితుల్లో ఉండటం విశేషం**

**ఒప్పంద పత్రాలు, లాప్‌టాప్‌లు స్వాధీనం.. రూ.75 లక్షల మోసం బయటపడినట్లు పోలీసులు వెల్లడి**

హైదరాబాద్ : దేశవ్యాప్తంగా కోట్ల రూపాయల మోసాలకు పాల్పడుతున్న క్యూనెట్ కేసులో పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. ఈ కేసులో 32 మంది నిందితులను అరెస్టు చేసినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. మూడు రాష్ట్రాల్లో సమన్వయంతో సోదాలు నిర్వహించి ఈ అరెస్టులు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ ఆపరేషన్ కోసం హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు 30 బృందాలుగా విడిపోయి విస్తృతంగా దాడులు నిర్వహించారు. నిందితుల నుంచి భారీగా ఒప్పంద పత్రాలు, లాప్‌టాప్‌లు మరియు ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో అరెస్టయిన వారిలో ఎక్కువ మంది ఐటీ ఉద్యోగులు ఉండటం గమనార్హమని పేర్కొన్నారు. ఇప్పటివరకు నమోదైన నాలుగు కేసుల్లో కనీసం 11 మంది బాధితులు సుమారు రూ.75 లక్షల మేర మోసపోయినట్లు గుర్తించామని సీపీ వివరించారు. ఈ మోసం మరింత విస్తృతంగా ఉండే అవకాశముందని భావిస్తూ, మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. మల్టీ లెవల్ మార్కెటింగ్ పేరుతో జరిగే ఇలాంటి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సజ్జనార్ సూచించారు. ఇలాంటి పథకాలలో చేరడం, ఇతరులను చేర్పించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. బాధితులు ఎవరైనా ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు.



# 31న భగవాన్ మహావీర్ 2625వ జయంతోత్సవాలు

## శ్రీ మహావీర్ జైన్ సేవ సంఘ్ తెలంగాణ కోర్ కమిటీ సభ్యులు ప్రదీప్ సురానా



హైదరాబాద్, మార్చి 23: తాను గ్రహించిన శాశ్వత సత్యాన్ని ప్రజలకు బోధించిన జైనమత 24వ తీర్థంకరుడైన వర్ధమాన భగవాన్ మహావీర్ 2625వ జయంతోత్సవాలను 2026, మార్చ్ 31న సికింద్రాబాద్, ఇంపీరియల్ గార్డెన్స్ లో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ మహావీర్ జైన్ సేవ సంఘ్, త్రినగర్, తెలంగాణ కోర్ కమిటీ సభ్యులు ప్రదీప్ సురానా, పరస్ ర్యాంక, కిషోర్ ముతా, మహావీర్ టాటెడ్, జై ప్రకాష్ ముఖాన, విజయ్ సూరన, నేమి ముఖాన, పవన్ పాండియ, సురేష్ బోహ్రా, కైలాష్ మండోత్, ఘేవర్ కొఠారి, దినేష్ జైన్ లు హైదరాబాద్, బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో సోమవారం జరిగిన విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా భగవాన్ మహావీర్ 2625వ జయంతోత్సవల బ్రోచర్ ను వారు విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ భగవాన్ మహావీర్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 31 తేదీన ఉదయం తొమ్మిది గంటలకు తాడ్ బాన్ హనుమాన్ దేవాలయం నుండి ఇంపీరియల్ గార్డెన్, సికింద్రాబాద్ వరకు మహావీరుని విగ్రహాన్ని అలంకరించిన రథయాత్ర మరియు "వర్గోద" వైభవోపేతమైన ఆధ్యాత్మిక ఊరేగింపు ను నిర్వహిస్తున్నట్లు అనంతరం ఉదయం పది గంటలకు ఇంపీరియల్ గార్డెన్ లో ఉత్సాహభరితమైన ధర్మ సభ జరుగుతుందని తెలిపారు. జంట నగరాల నుండే కాకుండా తెలంగాణ రాష్ట్ర నలుమూలలనుండి వేలాదిమంది జైన భక్తులు హాజరైతారని. పూజ్య జైన సన్యాసులు, సన్యాసినులు ధర్మ సభలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు, శాంతి, కరుణ, వినయం, నిస్వార్థత మరియు ఆధ్యాత్మిక జాగృతి సందేశంతో జీవించాలనే లక్ష్యంతో ప్రార్థనలు చేస్తారని, భగవాన్ మహావీరుని బోధనలు జైన తత్వశాస్త్రానికి మూల సూత్రాలుగా ఉన్నా అహింస, సత్యం, అస్తేయ, బ్రహ్మచర్యం, అపరిగ్రహం వంటివి బోధిస్తారని వారు తెలిపారు. ఈ ధర్మ సభలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు వివిధ జైన మండళ్లు ఏర్పాటు చేసిన స్టాల్ లలో ప్రసాదం, పానీయాలు ఉచితంగా పంపిణి చేస్తారని వెల్లడించారు. ఈ రథయాత్ర, ధర్మ సభలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ వారు విజ్ఞప్తి చేసారు.

## ప్రభుత్వ వివక్షకు నిరసనగా...
## రేపు జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"



హైదరాబాద్, మార్చి 23: జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా ఈనెల 25వ తేదీన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్– ఐ అండ్ పీఆర్ ఆఫీస్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో జర్నలిస్టులను పూర్తిగా విస్మరించిందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల తీవ్రమైన వివక్ష చూపుతుందని చెప్పడానికి మొన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెటే నిదర్శనమని అన్నారు. బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేకపోవడం, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకపోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇంతవరకు ఇవ్వలేదని,హెల్త్ కార్డులు సైతం ఇవ్వలేకపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పు సాకుతో ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు. మీడియా అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్ వేయలేదని, పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించడం లేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదని, జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు.ఈ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈనెల 25న తలపెట్టిన "ఛలో హైదరాబాద్–ఐఅండ్ పీఆర్ ఆఫీస్" ఆందోళన కార్యక్రమంలో రాష్టవ్యాపితంగా జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ రాణించాలి

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ మార్చ్ 23(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ కార్తికేయ గ్రౌండ్స్ లో వడ్డెర సంఘం వారి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడా పోటీల్లో రాణించాలని, గెలుపు కంటే క్రీడా స్ఫూర్తి, జట్టు కృషి, క్రమశిక్షణలే ఎక్కువ విలువైనవని తెలిపారు. తమ నైపుణ్యాలలో ప్రదర్శించడానికి శాశ్వత స్నేహబంధాలను పెంపొందించుకోవడానికి లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని జట్లుకు విజయం చేకూరాలని ఆకాంక్షిస్తూ టోర్నమెంటు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మున్సిపల్ బీఆర్ఎస్ యువ నాయకులు, గద్దె గణేష్, కుమార్ యాదవ్, అరికేల సురేష్ ముదిరాజ్ మరియు బౌరంపేట బీఆర్ఎస్ యువనాయకులు కుమ్మరిమల్లేష్, వి.తిరుపతి, రాజు, బాలరాజ్, బాలు పాల్గొన్నారు.

## నిజాంపేట్ సర్కిల్‌లో దోమల నివారణకు
## చెరువుల్లో గుర్రపు డెక్కను తక్షణమే తొలగించాలి



కుత్బుల్లాపూర్ మార్చ్ 23(వాయిస్ టుడే): నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని పలు చెరువుల్లో పెరుగుతున్న దోమల సమస్యపై స్థానిక ప్రజలు మరియు నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు. పాపయ్య కుంట, తురక చెరువు, బాచుపల్లి పెద్ద చెరువు, మేడికుంట, పత్తికుంట వంటి చెరువుల్లో సమీప కాలనీల నుండి డ్రైనేజ్ నీరు చేరడం వల్ల పరిస్థితి మరింత విషమంగా మారింది. అదేవిధంగా చెరువులంతా గుర్రపు డెక్క (వాటర్ హైసింత్)తో కప్పుకుపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి, ప్రజలు రాత్రిళ్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ చెరువుల నీరు ప్రగతి నగర్‌లోని అంబేర్ చెరువులో కలవడం వల్ల ప్రగతి నగర్, నిజాంపేట్, హైదర్‌నగర్ ప్రాంతాల్లో దోమల సమస్య మరింత పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసి క్రింది అంశాలను కోరారు: చెరువుల్లోని గుర్రపు డెక్కను తక్షణమే తొలగించడం ఐదు చెరువుల అభివృద్ధికి నిధులు కేటాయించడం డ్రైనేజ్ నీరు చెరువుల్లోకి చేరకుండా డైవర్షన్ వ్యవస్థ ఏర్పాటు, ఎస్టిపి (స్ టీ పి )ల ఏర్పాటు, వాకింగ్ ట్రాక్‌ల అభివృద్ధి ద్వారా చెరువులను శుభ్రమైన నీటి వనరులుగా మార్చడం, దీనిపై స్పందించిన అధికారులు అంబేర్ చెరువు, తురక చెరువుల అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అదేవిధంగా దోమల నివారణ కోసం గుర్రపు డెక్క నియంత్రణకు రసాయన స్ప్రేలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, అరుణ్ రావు, కృష్ణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.ప్రజలు ఈ చర్యలు త్వరితగతిన అమలు అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## రామేశ్వరంబండ మల్లన్న గుట్ట జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు : ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ గ్రామ పరిధిలో గల మల్లన్న గుట్ట స్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవం, జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త, కౌన్సిలర్ అంతిరెడ్డి ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆన్యాయాన్ని ఎదిరించడమే భగత్ సింగ్‌కు ఇచ్చే నివాళి

### సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్




కుత్బుల్లాపూర్ మార్చ్ 23(వాయిస్ టుడే ): భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా నేడు సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ మరియు భగత్ సింగ్ మార్గ్ లో ఉన్న భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమామహేష్ మాట్లాడుతూ నేటి యువత కుల, మత రాజకీయాలను ప్రోత్సహించకుండా భగత్ సింగ్ ఆశించిన సమసమాజ నిర్మాణం కోసం యువత నడుం బిగించాలని, సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ఉంటే ప్రజల్లో చైతన్యం వచ్చి ప్రజల హక్కులను కాపాడబడతాయని అప్పుడే భగత్సింగ్,రాజ్ గురు మరియు సుఖ్ దేవ్ లు కోరుకున్నటువంటి సమ సమాజం నిర్మాణం అవుతుందని అదే మనం ఆ వీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ దేశం నుండి తెల్లదొరలు పోయి నల్ల దొరలు రావడమే లక్ష్యం కాకూడదని ఈ దేశంలో ఉన్నటువంటి సహజ సంపదలన్నీ ప్రజలకే చెందాలని ఎవరు కూడా దోపిడీకి గురి కావద్దని అందరూ సమానత్వంతో బతకాలని కోరుకొని ఆరోజు భగత్ సింగ్ ఈ దేశం కు స్వాతంత్రం కోసం నూనుగు మీసాల వయసులోనే ఉరితాడును ముద్దాడిన గొప్ప విప్లవకారుడు అని అన్నారు. అలాంటిది నేడు ఎటువంటి త్యాగాలు చేయకుండా బ్రిటిష్ వారి కోసం ప్రజలను ఉద్యోగాల్లోకి చేరాలని పిలుపులించినటువంటి, మత సంస్థలను స్థాపించినటువంటి సావర్కర్ లాంటి వారి ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ దేశ యువతలో స్ఫూర్తినిచ్చినటువంటి కొమరం భీమ్, ఛత్రపతి శివాజీ, అశ్వకుల్లా ఖాన్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ లాంటి వీరుల చరిత్రలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై మేధావులపై ఉపాధ్యాయులపై ఉందని అందుకు సిద్ధం కావాలని అన్నారు లేకపోతే ప్రజలు మూఢత్వంలో మునిగి ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయి మరోసారి బానిసలుగా మారే ప్రమాదం ఉన్నదని కావున విప్లవ వీరుల చరిత్రను ప్రజలకు తెలియజేయాలని కోరారు.

ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి అధ్యక్షత వహించగా సహాయ కార్యదర్శి హరినాథ్ రావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్ ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు శాఖ కార్యదర్శిలు సహదేవరెడ్డి, నరసింహారెడ్డి, రవి యువజన సంఘం నాయకులు మజ్జి గౌరీ, మారెప్ప, సోమయ్య, సామెల్, ఆశప్ప ఇమామ్, బాబు తదితరులు పాల్గొనడం జరిగింది.



## తేజా రాయపాటికి ఎఫ్ టీపీసీ ఇండియా రైజింగ్ స్టార్ అవార్డు

హైదరాబాద్, మార్చి 23: యువ నటుడు తేజా రాయపాటి 23 (ఇరవై మూడు) చిత్రంలో తన అద్భుత ప్రతిభను కనబరిచి, ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం నుంచి గద్దర్ అవార్డు ను అందుకున్నారు. అలాగే తెలుగు సినిమా వేదిక సంస్థ నుంచి ఉగాది సినీ నంది పురస్కారం అందుకున్న యువ నటుడు తేజా రాయపాటి ఖాతాలో మరో ప్రతిష్టాత్మక అవార్డు చేరింది. ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్ టీ పీ సీ ఇండియా) ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన ఫిల్మ్ టైకూన్ అవార్డ్స్ కార్యక్రమంలో భాగంగా, తేజా రాయపాటిని రైజింగ్ స్టార్ అవార్డు తో సత్కరించారు. ఈ అవార్డును సంస్థ అధ్యక్షుడు చైతన్య జంగా, కార్యదర్శి విజయ్ వర్మ పాకలపాటి సమక్షంలో, ప్రముఖులు పాతూరి నాగభూషణం, గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా అందజేశారు. జాతీయ స్థాయి సినీ సంస్థ నుంచి అందుకున్న ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, సందేశాత్మక చిత్రంతో అరంగేట్రం చేసిన తాను, భవిష్యత్తులో కమర్షియల్ చిత్రాలకు కూడా ప్రాధాన్యత ఇస్తానని తేజా రాయపాటి తెలిపారు.



## మున్నూరుకాపు సంఘం యూత్ గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ గా ఎడ్ల విశాల్ పటేల్

హైదరాబాద్, మార్చి 23: తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం (పటేల్స్) యూత్ విభాగం గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ గా ఎడ్ల విశాల్ పటేల్ ను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు సోమవారం యూత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రాజ్ కుమార్ నియామకపు పత్రాన్ని అందజేశారు. గ్రేటర్ పరిధిలో మున్నూరుకాపు సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎడ్ల విశాల్ పటేల్ తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్, గ్రేటర్ హైదరాబాద్ ఆధ్యక్షుడు ఆర్.వి.మహేందర్ కుమార్, టి.రాజ్ కుమార్ లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



## ప్రాచీన కళలను ఆదరించాలి

### బిజెపి విశ్వకర్మ రాష్ట్ర కన్వీనర్ పూసల బ్రహ్మాచారి

హైదరాబాద్, మార్చి 23: ప్రాచీన కళలను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి విశ్వకర్మ రాష్ట్ర కన్వీనర్, పోచమ్మ ముత్యాలమ్మ దేవాలయ చైర్మన్ పూసల బ్రహ్మాచారి అన్నారు. సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ ఆధ్వర్యంలో కళ్యాణ్ యాంఫిథియేటర్,లో నిర్వహిస్తున్న 'వసంతోత్సవం 2026' కళా ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు ముఖ్యఅతిథిగా బ్రహ్మాచారి పాల్గొని సాకేత్ కాలనీ జాయింట్ సెక్రటరీ రవీందర్ రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ వ్యవస్థాపకురాలు పద్మా కళ్యాణ్ మరుగున పడిపోతున్న కళలను భావితరాలకు అందించే ప్రయత్నం చేస్తూ.. కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పే అద్భుతమైన కథాగాన కళారూపం 'బుర్రకథ' ప్రదర్శించడం సంతోష దాయకమన్నారు. సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ ప్రధాన సలహాదారులు లయన్ డాక్టర్ సింగిశెట్టి సత్యనారాయణ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ వ్యవస్థాపకురాలు పద్మా కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు ప్రముఖ కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



## ప్రజల నుండి వినతులను స్వీకరించిన స్థానిక మాజీ శాసనసభ్యులు లికూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 23(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ నివాసం ( షాపూర్ నగర్) లో వివిధ సమస్యలపై పలు కాలినీల నుండి మరియు వివిధ బస్తీలను నెలకొన్నటువంటి మౌలిక సమస్యలు ( అంతర్గత రోడ్లు మరియు డ్రైనేజీ, మంచినీటి సరఫరా వంటి ) సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలను అందజేశారు.పై సమస్యలపై మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ప్రభుత్వ అధికారులతో తక్షణమే మాట్లాడు కొన్నింటిని త్వరితగతిన పరిష్కరించారు మరికొన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని కాలినివాసులు మరియు బస్తి వాసులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు వివిధ బస్తల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ సీసీ రోడ్ల పనుల పరిశీలన

శేరిలింగంపల్లి, మార్చి 23 (వాయిస్ టుడే): కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ గారు సోమవారం కొండాపూర్‌లోని శ్రీరామ్ నగర్ 'ఏ' బ్లాక్‌లో జరుగుతున్న నూతన సిమెంట్ కాంక్రీట్ (సీసీ) రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనుల పురోగతిని సమీక్షిస్తూ, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పనులు జరుగుతున్న ప్రదేశంలో డిపార్ట్మెంట్ ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో మాట్లాడిన హమీద్ పటేల్ గారు, పనులను సమయానికి మరియు నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి లోపాలు లేకుండా పనులు నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. శ్రీరామ్ నగర్ 'ఏ' బ్లాక్‌లో సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా కాలనీ ప్రజలకు మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గతంలో వర్షాకాలంలో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, దీర్ఘకాలికంగా మన్నికైన రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. స్థానికులు ఈ అభివృద్ధి పనులపై సంతోషం వ్యక్తం చేస్తూ, కొత్త రోడ్ల వల్ల తమ రోజువారీ ప్రయాణం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మరియు స్థానిక నాయకత్వం, ముఖ్యంగా ఎమ్మెల్యే గాంధీ గారు మరియు మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ గారి సహకారంతో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కే. శివకుమార్, తిరుపతి యాదవ్, టీవీ రమణ, ప్రసాద్ రావు, రత్న రాజు, డా. మల్లేష్, విజయ్ కుమార్ రెడ్డి, షేక్ రఫీ, విజయలక్ష్మి, రెహమాన్, వాజీద్, రామకృష్ణ, ధనుంజయ్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో ఎస్.ఆర్.జితేష్ కుమార్ కు పీహెచ్.డీ



పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఎస్.ఆర్.జితేష్ కుమార్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'హైఫనేటెడ్ విశ్లేషణాత్మక పద్ధతులు, క్యూబీడీ వినియోగించి కోలెసెవెలామ్ హెచ్సీఎల్, బిక్టెగ్రావిర్, ఎల్విటెగ్రావిర్, వోరికోనజోల్ లలో కొత్త మలినాల నిర్ధారణ, ధ్రువీకరణ' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.కోటేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ పరిశోధన వినూత్నమైన, తక్కువ ఖర్చుతో కూడిన, నియంత్రణలకు అనుగుణమైన విశ్లేషణాత్మక పద్ధతులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు వెల్లడించారు. ఈ అధ్యయనం, ఉత్పరివర్తన ప్రమాదాలకు సంబంధించిన కీలకమైన భద్రతాపరమైన ఆందోళనలను పరిష్కరిస్తూ, ముఖ్యమైన ఫార్మాస్యూటికల్ మందులలోని నూతన, జన్యువిషపూరిత మలినాలను గుర్తించి, వాటి పరిమాణాన్ని నిర్ధారించడానికి HPLC-MS/MS, LC-MS, and GC-MS వంటి అధునాతన సాంకేతిక పద్ధతులతో పాటు, ప్రయోగాల రూపకల్పన (డీవోఈ), రూపకల్పన ద్వారా నాణ్యత (క్యూబీడీ) సూత్రాలను ఉపయోగిస్తుందని వివరించారు. ఈ పరిశోధన, సంక్లిష్ట ఔషధ పదార్థాలలో మలినాల నిర్ధారణ కోసం పటిష్టమైన, ధ్రువీకరించిన పరిష్కారాలను అందిస్తూ, ఔషధ నాణ్యత, భద్రతకు గణనీయంగా దోహదపడుతుందన్నారు. డాక్టర్ జితేష్ కుమార్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## టెంపుల్ బస్ స్టాప్ వద్ద చలివేంద్రం ఏర్పాటు

### – ప్రజల దాహార్తి తీర్చేందుకు యువసేన ముందడుగు

కూకట్ పల్లి : మార్చి 23(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీ పరిధిలో స్థానిక ప్రజల దాహార్తిని తీర్చేందుకు మరియు వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సోమవారం టెంపుల్ బస్ స్టాప్ వద్ద శ్రీకృష్ణదేవరాయ కాపు యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రం ద్వారా ప్రయాణికులు, కార్మికులు, స్థానిక ప్రజలకు తాగునీరు అందిస్తూ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషంగా నిలిచింది. వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలకు చల్లని నీరు అందించడం అత్యంత అవసరమని భావించిన యువసేన సభ్యులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలు యువసేన సభ్యుల సేవా స్ఫూర్తిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మోటిపల్లి భరత్ కుమార్, భాస్కర్, తుమ్మల మోహన్ కుమార్, సాయి, సందీప్, వెంకట్ తదితరులు పాల్గొని చలివేంద్రం నిర్వహణలో చురుకుగా సేవలందించారు. కార్యక్రమం విజయవంతంగా సాగడంలో వారి సహకారం కీలకంగా నిలిచింది. ప్రజల పట్ల సేవా భావంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు.

# చిట్కుల్‌లో మిన్నంటిన ఆధ్యాత్మిక వేడుకలు

**నీలం మధు ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ సీతా రామచంద్రుని ఊరేగింపు..**

**కేరళ మేళం, కథాకళి, శివ నృత్యాలు, ఆంజనేయుడి వేషధారణతో ఆకట్టుకున్న ఊరేగింపు ఉత్సవాలు..**

**మహిళలతో కలిసి ఆ శ్రీరాముని గీతాలకు కోలాటం ఆడిన నీలం దంపతులు..**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు మూడవ రోజైన సోమవారం అత్యంత వైభవంగా కొనసాగాయి. సోమవారం ఉదయం నుండే ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గోపూజ, మూలమంత్ర అనుష్ఠానములు, పురుష సూక్త హవనములు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నీలం మధు దంపతులు స్వయంగా ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని, లోక కల్యాణం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సోమవారం సాయంత్రం జి టి న్ కాలనీ నుండి ఐలమ్మ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా సాగిన విగ్రహాల ఊరేగింపు కనువిందు చేసే సాంస్కృతిక ప్రదర్శనలతో చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జై శ్రీ రామ్ నినాదాలతో పుర వీధులు భక్తిభావంతో పులకించిపోయాయి.

కేరళ కళాకారుల విన్యాసాలు , శివ తాండవ నృత్యాలు, ఆంజనేయుడి వేషధారణ ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. స్వామి వారి విగ్రహాల ఊరేగింపు లో కేరళ నుండి ప్రత్యేకంగా రప్పించిన కళాకారుల చెండ మేళం గ్రామం అంతటా ప్రతిధ్వనించాయి. పురాణ గాథలను కళ్లకు కట్టేలా ప్రదర్శించిన కథాకళి నృత్యం, వీక్షకులను మంత్రముగ్ధులను చేశాయి, శివ తాండవ నృత్యాలు ఊరేగింపుకు ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక శోభను తీసుకుని వచ్చాయి. ఈ సందర్భంగా శ్రీ రామ భక్తి గీతాలకు నీలం మధు దంపతులు మహిళలతో కలిసి కోలాటం ఆడుతూ భక్తి పర్యవశ్యంలో మునిగిపోయారు. ఆద్యంతం భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగ గా జరిగిన ఈ ఊరేగింపు వేడుకలను గ్రామ ప్రజలు ఆసక్తిగా తిలకించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.



## ప్రజా వాణి కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ సమస్యలపై రాజన్న టీమ్ ఫిర్యాదు

కూకట్ పల్లి; మార్చి 23(వాయిస్ టుడే): మూసాపేట్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమం సోమవారం స్థానిక సమస్యల పరిష్కారానికి వేదికగా మారింది. ఈ సందర్భంగా రాజన్న టీమ్ సభ్యులు, బుల్లెట్ రవి ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డీసీని కలిసి పలు కీలక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. రోడ్డు పనులలో నిర్లక్ష్యం ఎల్లమ్మ బండ ప్రాంతంలోని కొత్త వాటర్ ట్యాంక్ వద్ద రోడ్డు నిర్మాణం పూర్తయి చాలా రోజులైనా, అక్కడ పేరుకుపోయిన మట్టిని ఇప్పటివరకు తొలగించకపోవడం స్థానికులకు ఇబ్బందిగా మారిందని టీమ్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మట్టి తొలగించి రహదారి సక్రమంగా వినియోగానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని డీసీని కోరారు. వాటర్ ట్యాంక్ వద్ద భద్రతా లోపం అదే ప్రాంతంలోని వాటర్ ట్యాంక్ నుంచి ఆల్విన్ కాలనీ, ఎల్లమ్మ బండకు నీటి సరఫరా జరుగుతున్న నేపథ్యంలో, అక్కడ భద్రతా ఏర్పాట్లు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. రాత్రి సమయంలో కొందరు గంజాయి సేవిస్తూ స్థానికులకు అసౌకర్యం, భయాందోళనలు కలిగిస్తున్నారని తెలిపారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని: సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం 24 గంటల వాచ్‌మన్ నియామకం డచేయాలని అధికారులను కోరారు. ఈమేరకు కమ్యూనిటీ హాల్ దుర్వినియోగం ఎల్లమ్మ బండలోని భారతీయ విద్యాలయ పాఠశాల సమీపంలో ఉన్న కమ్యూనిటీ హాల్ కొందరి ఆధీనంలో ఉండటం తీవ్ర విమర్శలకు దారి తీసింది. కొంతమంది వ్యక్తులు తమ పార్టీ బ్యానర్లు ఏర్పాటు చేసి, వ్యక్తిగత వాహనాలను అక్కడ పార్క్ చేసుకోవడం వల్ల 18 కాలనీల ప్రజలకు హాల్ అందుబాటులో లేకపోవడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫ్లెక్సీలను వెంటనే తొలగించడం కమ్యూనిటీ హాల్‌ను అన్ని కాలనీల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం చేయాలని డీసీని డిమాండ్ చేశారు. పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో ప్రభాకర్, రాకేష్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు. మొత్తంగా, ప్రజా వాణి కార్యక్రమం ద్వారా స్థానిక సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన రాజన్న టీమ్ చర్యలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరిస్తారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## మూసాపేటలో పాదచారుల నడక మార్గానికి లిఫ్ట్ ఏర్పాటు చేయాలని వినతి

### -- కూకట్‌పల్లి పార్టీ అధ్యక్షుడు (బి బ్లాక్) తూము వేణు



కూకట్‌పల్లి, మార్చి 23(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రజల సౌకర్యం కోసం మరో కీలక అంశం ముందుకు వచ్చింది. సోమవారం కూకట్‌పల్లి పార్టీ అధ్యక్షుడు (బి బ్లాక్) తూము వేణు, 'ఎ' బ్లాక్ అధ్యక్షుడు పి. నాగిరెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్, మూసాపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అమీర్, అలాగే స్థానిక కాలనీ సభ్యులు కలిసి కూకట్‌పల్లి జోన్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఒక ముఖ్యమైన సమస్యపై దృష్టి సారించారు. మూసాపేట ప్రధాన రహదారిపై ప్రజలు విస్తృతంగా ఉపయోగించే పాదచారుల నడక మార్గంలో లిఫ్ట్ సౌకర్యం లేకపోవడం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను వివరించి, వెంటనే లిఫ్ట్ ఏర్పాటు చేయాలని కోరుతూ కమిషనర్‌కు అధికారిక వినతిపత్రాన్ని సమర్పించారు. వినతిపత్రంలో ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు మరియు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులు నడక మార్గాన్ని ఉపయోగించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మెట్లు ఎక్కడం వారికి కష్టసాధ్యంగా మారడంతో రహదారి దాటడం ప్రమాదకరంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, పాదచారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని తక్షణమే లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రజల సౌకర్యం కోసం అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే చర్యలు తీసుకుంటారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, స్థానిక ప్రజలు సమస్య పరిష్కారం వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలంగాణ దివ్యాంగుల 'మహా పాలాభిషేకం

హైదరాబాద్, మార్చి 23, 2026: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రకటించిన ఉచిత బస్సు ప్రయాణం, 6 వేల రూపాయల పింఛను, తీవ్ర వైకల్యం ఉన్న వారికి 15 వేల రూపాయల పింఛను మరియు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పదవుల వంటి చారిత్రాత్మక నిర్ణయాలకు కృతజ్ఞతగా, నేడు హైదరాబాద్‌లోని బస్సు భవన్ వేదికగా తెలంగాణ దివ్యాంగులు అత్యంత వైభవంగా చంద్రబాబు చిత్రపటానికి "మహా పాలాభిషేకం" నిర్వహించారు. చీ=ణ ×చీణ×ూ, ాజ×ూ (స్టేట్), మరియు ుచీణూ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి వందలాది మంది దివ్యాంగులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని తోటి దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపినందుకు కృతజ్ఞతగా, దివ్యాంగుల పాలిట ఆశాజ్యోతిగా నిలిచిన ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తూ హర్షధ్వానాల మధ్య దివ్యాంగులు తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా NPRD INDIA జాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్ ,స్కైటు రాష్ట్ర అధ్యక్షులు షఫీ అహ్మద్ , ుచీణూ రాష్ట్ర అధ్యక్షులు ఎ వెంకట్ రెడ్డి లు మాట్లాడుతూ, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానవత్వంతో తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులందరికీ ఒక భరోసానిచ్చాయని కొనియాడారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం




మరియు భారీ పింఛన్ల ద్వారా ఆర్థిక తోడ్పాటు అందించడమే కాకుండా, రాజకీయాల్లోనూ భాగస్వామ్యం కల్పించడం ద్వారా దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని వారు పేర్కొన్నారు. దివ్యాంగుల కష్టాలను గుర్తించి చారిత్రాత్మకమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఈ సందర్భంగా తెలంగాణ దివ్యాంగులు ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా దివ్యాంగులకు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు ప్రయాణం, పింఛన్ 6 వేలు, తీవ్ర వైకల్యం వారికి 15 వేల పింఛను, లోకల్ బాడీల్లో నామినేటెడ్ పదవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్పీఆర్డీ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లికార్జున్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మంద భిక్షపతి యాదవ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గంగా రెడ్డి, రంగారెడ్డి అధ్యక్షులు భాస్కరాచారి, రాష్ట్ర నాయకులు కాసా ప్రవీణ్, స్కైటు హైదరాబాద్ కో ఆర్డినేటర్ , శ్రీశైలం, మహిళ విభాగం రాష్ట్ర నాయకురాలు లలిత జన, మోహన్, డప్పు స్వామి, GD ఖాన్, సాయికుమార్, టియండిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్‌ను యువతి, యువకులు ఆదర్శంగా తీసుకోవాలి

## సిఐటియు ఆధ్వర్యంలో ఫ్రీ మెడికల్ క్యాంప్...

## ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కోటా కార్తీక్...

## వైద్యం అందరికీ అందుతనే దేశాభివృద్ధి జరుగుతుంది... సిఐటియు నేత కే. రాజయ్య...



పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్): పటాన్చెరులోని శ్రామిక్ భవన్లో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆ మేధా హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ శిబిరాన్ని ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కోట కార్తీక్ గారు ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయాలను యువతి యువకులు ముందుకు తీసుకుపోవాలని ఆయన కోరారు భగత్ సింగ్ ఆశయాల కోసం అందరూ ఆలోచించాలని చైతన్యం కావాలని ఆయన కోరారు చిన్న వయసులోనే స్వతంత్రం కోసం ప్రాణాలు ఇచ్చిన ధీరుడని ఆయన అన్నారు. కోటా కార్తీక్ గారు మాట్లాడుతూ ఆనాడు స్వతంత్రం కోసం కొట్లాడి ప్రాణ త్యాగాలు చేసిన వేల పదిమంది ఆశయాలు ఈరోజు వరకు కూడా నెరవేరేల్లదని స్వతంత్రం దేశ ములో ప్రజల సమస్యలు పరిష్కారం కావాలని ఆయన కోరారు స్వతంత్ర పోరాట ఫలాలు అందరికీ అందే వరకు యువతీ యువకులు ఉద్యమాలకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్వతంత్ర ఫలాలు దేశంలో కొద్దిమందికి అందినాయనే అన్నారు పెట్టుబడిదారులు బడా పెట్టుబడుదలగా మారుతున్నారని ఆయన అన్నారు పేదలు మరింత పేదలుగా మారుతున్న మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు దేశ స్వాతంత్రం కోల్పోయే ప్రమాదంలో దేశం ఉందని దీనిని ప్రజలందరూ గమనించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ పెంటయ్య సిఐటి రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య నాయకులు దారులు మాట్లాడుతూ అందరూ మాట్లాడాలని విద్య వైద్యం పేదలందరికీ పాలకులే అందించాలని ప్రజల సమస్యలన్నీ కూడా పరిష్కారం చేయాలని అటువైపు అందరూ ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు... దేశంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటేనే దేశం ముందుకు పోతుందని దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని ఉత్పత్తి జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యం నాగేశ్వరరావు అర్జున్ సురేష్ రామకృష్ణ సిఇ బాబు సుదర్శన్ నర్సింలు అమ్మేద హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా ఉగాది పురస్కారాల వేడుక

## మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా అవార్డుల ప్రదానం

హైదరాబాద్, మార్చి 23 (వాయిస్ టుడే): తెలుగు నూతన సంవత్సరమైన పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం 99 ఎం ఛానల్ చైర్మన్ తోట చంద్రశేఖర్ ఐఏఎస్ (ఆర్) ఆధ్వర్యంలో జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మెగాస్టార్, కేంద్ర మాజీ మంత్రి కొణిదెల చిరంజీవి హాజరై, వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన అవార్డు గ్రహీతలకు మెమెంటోలు, శాలువాలతో సత్కరించారు. విద్య, వైద్యం, సామాజిక సేవ, సాంస్కృతిక రంగాలలో విశేష కృషి చేసిన వారికి ఈ పురస్కారాలు అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన చిరంజీవి, ఉగాది పండుగ తెలుగు సంస్కృతికి ప్రతీక అని పేర్కొంటూ, "ఉగాది కొత్త ఆశలు, కొత్త ఆరంభాలకు నాంది కావాలని, ప్రతి కుటుంబంలో సంతోషాలు నిండాలని" ఆకాంక్షించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలందరికీ, అభిమానులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖులు, సాంస్కృతిక రంగానికి చెందిన వ్యక్తులు, వివిధ రంగాల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలో డాక్టర్ కొండ దేవయ్య పటేల్ పాల్గొని,మెగాస్టార్ కొణిదెల చిరంజీవికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఉగాది పురస్కారాల కార్యక్రమం తెలుగు సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలను ప్రతిబింబిస్తూ, సమాజంలో విశిష్ట సేవలు అందించిన వారికి గుర్తింపునిచ్చే వేదికగా నిలిచింది. కార్యక్రమం సాంప్రదాయ వాతావరణంలో సాంస్కృతిక ప్రదర్శనలు, కళాకారుల విన్యాసాలతో ఆకట్టుకుంది.



# వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరాపై కాంగ్రెస్ నేతల విజ్ఞప్తి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి



కూకట్‌పల్లి, మార్చి 23(వాయిస్ టుడే): రాబోయే తీవ్రమైన వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కూకట్‌పల్లి నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు ఈరోజు కెపిహెచ్బి సర్కిల్ వాటర్ వర్క్స్ డీజీఎం త్రినాథ్ ను కేపిహెచ్బి కాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వసంత నగర్ సహా పరిసర కాలనీల్లోని అన్ని పేజీలకు తాగునీరు సక్రమంగా, నిరంతరాయంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో త్రినాథ్ చేసిన పనితీరు, ఈ ప్రాంతంపై ఆయనకు ఉన్న పూర్తి అవగాహనను గుర్తు చేస్తూ, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే చొరవతో పనిచేయాలని కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేస్తూ, అట్టడుగు వర్గాల వరకు సంక్షేమ ఫలాలను చేరవేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ఈ క్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ఆదేశాల మేరకు ప్రతి కాలనీలో తిరుగుతూ ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని వివరించారు. అంతేకాకుండా, వేసవి కాలంలో నీటి కొరత లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరా సవ్యంగా జరిగేలా చూడాలని డీజీఎం త్రినాథ్ ని ప్రత్యేకంగా కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల ప్రాథమిక అవసరమైన తాగునీటి సమస్యపై కాంగ్రెస్ నాయకులు చొరవ చూపడం స్థానికంగా చర్చనీయాంశమైంది.



# రాష్ట్రీయ గౌరవ్ సమ్మాన్ అవార్డు అందుకున్న కర్క నాగరాజు

కూకట్పల్లి, మార్చి 23(వాయిస్ టుడే): కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్‌కు చెందిన కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి మరియు పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్క నాగరాజు అత్యంత ప్రతిష్టాత్మకమైన రాష్ట్రీయ గౌరవ్ సమ్మాన్ అవార్డు -- 2026 ను అందుకున్నారు. కలకత్తా నగరంలోని బెహెల శరత్ సదన్ ఆడిటోరియంలో జరిగిన ఘన కార్యక్రమంలో భారత మాజీ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెహతాబ్ హుస్సేన్ చేతుల మీదుగా ఈ అవార్డును ఆయన అందుకున్నారు. సామాజిక సేవ మరియు ట్రేడ్ యూనియన్ నాయకత్వం (సోషల్ సర్వీస్ ఽ ట్రేడ్ యూనియన్ లీడర్ షిప్) విభాగంలో ఆయనను ఎంపిక చేశారు.

ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కర్క నాగరాజు మీడియాతో మాట్లాడుతూ, ఈ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తాను చేసిన సామాజిక సేవలు మరియు ట్రేడ్ యూనియన్ ద్వారా కార్మికులకు చేస్తున్న సేవలను గుర్తించి హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, ఈ రోజు తనకు ఎంతో గర్వంగా మరియు భావోద్వేగంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రీయ గౌరవ్ సమ్మాన్ అవార్డు అందుకోవడం కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాకుండా, తన ప్రయాణంలో మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరి సమిష్టి కృషికి గుర్తింపుగా భావిస్తున్నానని అన్నారు. సామాజిక సేవ మరియు ట్రేడ్ యూనియన్ నాయకత్వం కోసం ఈ అవార్డు కార్మికుల సంక్షేమం మరియు సమాజ అభ్యున్నతి కోసం మరింత అంకితభావంతో పనిచేయాలనే తన నిబద్ధతను బలపరుస్తుందని తెలిపారు. నాయకత్వం అనేది పదవి గురించి కాకుండా బాధ్యత, అంకితభావం మరియు సేవ గురించి అని ఆయన స్పష్టం చేశారు. తనకు తోడుగా నిలిచిన కార్మికులు, మద్దతుదారులు మరియు కుటుంబ సభ్యులందరికీ ఈ గౌరవాన్ని అంకితం చేస్తున్నానని తెలిపారు. వారి ప్రోత్సాహం మరియు నమ్మకం తనకు గొప్ప బలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెంగాలీ సినీ నటులు, రాజకీయ నాయకులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.



# హెల్మెట్ పెట్టుకో ప్రాణం దాచుకో

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఖుఝఅఎంస్త్ర యాదవ్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా యాదగిరిగుట్ట ట్రాఫిక్ పిఎస్ పరిధిలో వంగపల్లి, పెద్ద కందుకూరు, ఆలేరు, మోటకొండూరు పరిధిలో హెల్మెట్ లేకుండాచీఎ163 హైవే ఎక్కే వాహనాలకు స్పెషల్ గా కౌన్సిలింగ్ చేయించి, అవసరమైన వాళ్లకి హెల్మెట్ కొనిపించి, హెల్మెట్ ధరించని వాళ్లకు ఫైన్లు విధించడం జరిగింది. వరంగల్ హైవే మీద టూ వీలర్స్ వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ స్ ధరించాలని లేనియెడల ఇకమీదట కచ్చితంగా ఫైన్లు విధించడం జరుగుతుందని స్థానిక యాదగిరిగుట్ట ట్రాఫిక్ సిఐ ఎలగొండ కృష్ణ తెలిపినారు. ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ ధరించడం వల్ల తలకు గాయాల తీవ్రత తగ్గుతుందని హాస్పటల్లో అయ్యే బిల్లు కూడా తగ్గుతుందని తెలిపినారు. ఈరోజు యాదగిరిగుట్ట ట్రాఫిక్ పిఎస్ పరిధిలో 36 హెల్మెట్లు కొనిపించడం,అదేవిధంగా హెల్మెట్ ధరించని వాహనదారులకు 44 ఫైన్స్ విధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్, ఆర్ఎస్ఐ రాజు, కానిస్టేబుళ్లు కోటి సురేష్ నితిన్ సైదులు మిగతా సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# భాగ్యనగర వాసులకు 1000 సంవత్సరాలనాటి మొట్టమొదటి సోమనాథ జ్యోతిర్లింగ దర్శనం

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ వేదిక్ ధర్మసంస్థాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, సత్సంగం

హైదరాబాద్: 23 మార్చి;( వాయిస్ టూ డే): అత్యంత అరుదైన, చారిత్రాత్మక ప్రాముఖ్యత కలిగిన మూల సోమనాథ జ్యోతిర్లింగపు పవిత్ర శకలాలను భక్తుల దర్శనార్థం హైదరాబాదు నారాయణగూడ కేశవ్ మెమోరియల్ లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ వేదిక్ ధర్మసంస్థాన్ సంస్థ భక్తుల సందర్శనార్థం ఉంచారు. ఈ సందర్భంగా భక్తుల సమక్షంలో సోమనాథ్ సపర్య పూజ, అనంతరం ధ్యానం, దివ్య సత్సంగం నిర్వహించారు. దాదాపు వేయి సంవత్సరాల క్రితం ఘజినీ మహమ్మద్ దాడిలో సోమనాథ దేవాలయం ధ్వంసమైన కాలంలో దక్షిణభారతానికి చెందిన అగ్నిహోత్ర బ్రాహ్మణులు ఆ లింగ శకలాలను రహస్యంగా తీసుకువచ్చి, వంశపారంపర్యంగా పూజిస్తూ కాపాడుతూ వచ్చి, ఇటీవలే వాటిని గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ సన్నిధికి సమర్పించి, వాటికి పునర్వైభవం తేవలసిందిగా కోరారు.




సోమనాథ పవిత్ర మూర్తులు దాదాపు వేయి సంవత్సరాలపాటు రహస్యంగా దాగి ఉన్న అనంతరం, శివుడు ఇప్పుడు తనను తాను వెల్లడించుకున్నాడు. ఈ పవిత్ర లింగాల రూపంలో ఉన్న అతని ఉనికి, శివునికి నాశనం అనేది లేదనే సత్యాన్ని నిరూపిస్తుంది. అతను శాశ్వతుడు." అని పేర్కొన్నారు. పన్నెండు జ్యోతిర్లింగాలలో మొదటగా పేర్కొనే సోమనాథ జ్యోతిర్లింగం అనేక విధ్వంసాలను తట్టుకొని భారతీయ సంస్కృతీ విశ్వాసాలకు ప్రతీకగా నిలిచింది. సంవత్సరం 2007 లో జరిపిన వైజ్ఞానిక పరిశోధనలలో, ఈ శకలాల మధ్యభాగంలో బలమైన అయస్కాంత క్షేత్రం ఉన్నదని తేలినప్పటికీ వాటిలో ఇనుము అతి తక్కువగా ఉండటం గమనార్హం. సోమనాథ లింగపు మూలపదార్థం భూమికి సంబంధించినది కాకపోవచ్చని కూడా కొన్ని పరిశోధనలు వెల్లడిం చాయి. ఈ కార్యక్రమంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొని జ్యోతిర్లింగాల దర్శనం చేసు కున్నారు. ఈ కార్యక్రమంలో డి.డి.సి. మరియు ఎ.బి.సి. సభ్యులు దాదువై రాధాకృష్ణ, శిల్ప,మల్లికార్జున రెడ్డి, మంజు మరియు ఆర్ట్ ఆఫ్ లివింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా అదృష్టమని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వేదిక్ ధర్మసంస్థాన్ కమిటీ సభ్యులు తెలిపారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో కాగడాల జ్వాలలు

## - బాలానగర్‌లో మారుమోగిన విప్లవ నినాదాలు

కూకట్‌పల్లి, మార్చి 23(వాయిస్ టుడే): బాలానగర్ డివిజన్ పరిధిలో సోమవారం షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా డి.వై.ఎఫ్.ఐ, ఐద్వా, సిఐటీయు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా కాగడాల ర్యాలీ నిర్వహించారు. రాజుకాలనీ గాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ స్థానిక ప్రధాన వీధుల గుండా సాగుతూ ప్రజల్లో దేశభక్తి జ్వాలలు రగిలించింది. కాగడాల కాంతులతో ముందుకు సాగిన కార్యకర్తలు విప్లవ నినాదాలతో ప్రాంతాన్ని మారుమోగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటీయు నాయకులు రాజశేఖర్, డి.వై.ఎఫ్.ఐ నాయకులు చైతన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్ త్యాగం యావత్ భారతదేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. యువతలో చైతన్యం కలిగించడమే ఈ ర్యాలీ లక్ష్యమని తెలిపారు. వారు ఇంకా మాట్లాడుతూ, భగత్ సింగ్ కలలు కనిన సమానత్వ సమాజం ఇప్పటికీ పూర్తిగా ఆవిష్కృతం కాలేదని, పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, కార్మికులపై జరుగుతున్న అన్యాయాలకు



వ్యతిరేకంగా పోరాటం అవసరమని అన్నారు. యువత, కార్మికులు, మహిళలు ఐక్యంగా ముందుకు వచ్చి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ ఆలోచనలు కేవలం చరిత్రలో మాత్రమే కాకుండా నేటి సమాజంలో కూడా మార్గదర్శక శక్తిగా నిలుస్తాయని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం నిరంతర పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు భగత్ సింగ్ అమర్ రహే, ఇంక్విలాబ్ జిందాబాద్, యువత ఒక్కటైతే మార్పు సాధ్యం వంటి నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కాగడాల ర్యాలీని చూసేందుకు స్థానిక ప్రజలు భారీగా చేరుకుని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మణిదీప్, ఐద్వా నాయకురాలు విజయ, భాగ్యలక్ష్మి, ఉమారాణి, సిఐటీయు శంకర్, ధర్మారావు, రాము, వెంకటయ్య విద్యార్థులు, మహిళలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని భగత్ సింగ్‌కు ఘనంగా నివాళులు అర్పించారు..



## ఐక్యమత్యం ప్రదర్శించినప్పుడే చట్టసభల్లో బీసీల సంఖ్య పెరుగుతుంది: మధుయాష్కి గౌడ్

**కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం చైర్మన్‌గా వీర్లపల్లి శంకర్, కన్వీనర్లుగా ధనలక్ష్మి వెంకటేష్‌ల ప్రమాణస్వీకారం**

**హాజరైన మధుయాష్కి**

గాంధీ భవన్లో జరిగిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం చైర్మన్ గా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కన్వీనర్లుగా డాక్టర్ జూలూరు ధనలక్ష్మి గారు, డాక్టర్ కేతూరి వెంకటేష్ గార్ల ప్రమాణ స్వీకారమహోత్సవ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకర్ , ధనలక్ష్మి వెంకటేష్ శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ వాకిటి శ్రీహరి సీనియర్ నేత వి. హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.స్థానిక సంస్థలలోనే కాకుండా ఎంపీ, ఎమ్మెల్యేలుగా చట్టసభలలో బీసీల ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్యమత్యం లేకపోవడం వల్లనే బీసీలు పోటీ చేసిన చోట అభ్యర్థులు ఓడిపోతున్నారని పేర్కొన్నారు. పార్టీ అవకాశం ఇచ్చినప్పుడు బీసీలు ఐక్యమత్యంతో ఉండి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మర్చిపోతున్నారన్నారు. ధన బలంగా మారిన ప్రస్తుత రాజకీయాలలో ఆర్థికంగా ఎదుర్కోవడం కష్టమని.. కేవలం ఐక్యమత్యంతో మాత్రమే బీసీలను ఎంపీలుగా, ఎమ్మెల్యేగా గెలిపించాలని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనకు బీసీలు ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలుగా ఉన్నత స్థాయిలో ఎదిగిన వారు తమ వ్యక్తిగత ప్రయోజనం కాకుండా.. తమ పదవీకాలంలో బీసీ సమాజం మేలు కోసం కృషి చేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా ఉన్న 38 జాతీయ స్థాయి బిసి కుల సంఘాలతో చర్చించి అనంతరమే దేశవ్యాప్తంగా కులగణన ఆవశ్యకతను, జనాభాకు తగ్గట్టుగా అవకాశాలను, సామాజిక న్యాయం డిమాండ్ ను రాహుల్ గాంధీ ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ మార్గ దర్శకంలో సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేపట్టారని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య , ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ , ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, నవీన్ యాదవ్, కార్పొరేషన్ చైర్మన్లు నూతి శ్రీకాంత్‌గౌడ్ మెట్టు సాయికుమార్ గౌడ్ నిర్మల, నేతలు డాక్టర్ వినయ్ కుమార్, కత్తి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ ఆప్టోమెట్రిస్ట్ డే సందర్భంగా తొర్రూరులో వేడుకలు

తొర్రూరు, మార్చి 23 వాయిస్ టుడే : తొర్రూరు పట్టణంలో ప్రపంచ ఆప్టోమెట్రిస్ట్ డే సందర్భంగా స్థానిక ఆప్టోమెట్రిస్టల సంఘం జిల్లా అధ్యక్షుడు వాంకుడోతు భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా కంటి ఆరోగ్యం ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, ప్రజలు తరచూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆధునిక జీవనశైలిలో కంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో, సరైన సమయంలో చికిత్స తీసుకోవడం అవసరమని ఆప్టోమెట్రిస్ట్‌లు పేర్కొన్నారు. ఈ వేడుకలో స్థానిక ఆప్టోమెట్రిస్ట్‌లు ఎనగందుల సంతోష్, పులిగుజ్జ మహేష్, అంజయ్యా, నవీన్, వెంకన్న, అజయ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ నలంద విద్యార్థులకు ఉగాది పురస్కారాలు

తొర్రూరు, మార్చి 23 వాయిస్ టుడే : మార్చి 19న స్వర్ణగిరి టెంపుల్ లో వాగ్దేవి ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన ఉగాది పురస్కారాలు అవార్డును శ్రీ నలంద హై స్కూల్ చిన్నారులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అశ్విత, సహస్ర, అక్షయ, వేదమహంతి, కృతి, సంహిత,ఆధ్యా, రూపేక్ష, శ్రీహిత, మంజుశ్రీ, అన్విత, నౌమిక, శ్రీవల్లి, అకిరా, ప్రణవిక, గాయత్రి,మైత్రి,భరణి, పరిణిక, భానుప్రియ, ఆధ్యా, మరియు హనీ పాల్గొని నృత్య ప్రదర్శన చేశారని పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుల రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, పాఠశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడ్ ఎసి శివ కోటేశ్వరరావు అకాడమిక్ డీన్ యాకన్న , సి ఇంచార్జ్ శ్రీనివాస్, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇంచార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్వేతా రెడ్డి, డాన్స్ మాస్టర్ పేరిణి రాజేందర్ తదితరులు పాల్గొని చిన్నారులను అభినందించారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ



రాజన్న సిరిసిల్ల, మార్చి - 23 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భం గా సిరిసిల్ల పట్టణం లోని గీతా నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని ఏ, బీ వింగ్ పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భం గా విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా పరిశీలించారు. సౌకర్యా లను పరిశీలించి..అధికారులకు పలు సూచనలు చేశారు.

# ప్లాటినం జూబ్లీ వేడుకల నిర్వహణకు సర్వం సిద్ధం

**దేశ విదేశాల నుండి హాజరుకానున్న పూర్వవిద్యార్థులు**

**పూర్వ విద్యార్థులందరూ తప్పక హాజరుకావాలి**

**పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు**

**జిల్లా కలెక్టర్, ఎన్‌పీడీసీఎల్ సీఎండీలకు ఆహ్వానం**



హనుమకొండ,వాయిస్ టుడే: 70 ఏళ్ల సువర్ణ చరిత్రను సొంతం చేసుకున్న వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకలకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 29వ తేదీ ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు తెలిపారు. 1956 సంవత్సరంలో స్థాపించబడిన ఈ విద్యాసంస్థ వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించి సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదిగేలా మార్గదర్శకత్వం అందించిందన్నారు. ఈ కళాశాలలో విద్యన భ్యసించిన పూర్వ విద్యార్థులు నేడు దేశ విదేశాలలో వివిధ రంగాలలో ప్రతిభ కనబరుస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నారని తెలిపారు. ఏడు దశాబ్దాల ఈ గర్వకర ప్రయాణాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ప్లాటినం జూబ్లీ వేడుకలు కేవలం ఒక సమావేశం మాత్రమే కాకుండా పూర్వ విద్యార్థుల జీవితాలలో ఒక స్మరణీయ ఘట్టంగా నిలవనున్నాయన్నారు. తరతరాల విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకుని తమ విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ,పాత స్నేహాలను మరింత బలపరుచుకునే అవకాశాన్ని ఈ కార్యక్రమం కల్పించనుందని,ఈ సందర్భంగా కళాశాలలో సేవలందించిన గురువులకు కృతజ్ఞతాభివందనలు తెలుపుతూ వారి సేవలను స్మరించుకునే ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహించ బడనున్నారు. అలాగే వివిధ రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరచిన పూర్వ విద్యార్థులను సన్మానించడం కార్య క్రమంలో భాగంగా కానుందని ఇ.వి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ వేడుకలలో రాష్ట్రవ్యాప్తంగా మరియు దేశ విదేశాల నుండి పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొననున్నారు కావున కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో జరుగుతు న్నాయని నిర్వాహకులు తెలిపారు. మార్చి 29న నిర్వహించ ˊనున్న ఈ మహాసమ్మేళనానికి వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థులందరూ తప్పక హాజరై ఈ అరుదైన సందర్భంగా భాగస్వాములు కావాలని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్ రావు విజ్ఞప్తి చేశారు.

**ప్లాటినం జూబ్లీ వేడుకలలో పాల్గొనండి**

వరంగల్ మహానగరంలో ప్రఖ్యాతిగాంచిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్థాపనకు 70 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మార్చి 29వ తేదీ ఆదివారం ప్లాటినం జూబ్లీ వేడుకలను నిర్వహిస్తున్న సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్,ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి లను పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వేడుకలకు అతిథులుగా హాజరుకావాలని ఆహ్వానించారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వరంగల్‌లో విద్యనభ్యసించి ప్రస్తుతం దేశ విదేశాలలో వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఈ వేడుకలకు హాజరుకానున్నారని తెలిపారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాశాల నూతన భవన నిర్మాణానికి రూ.28 కోట్లు మంజూరు చేయడంతో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల మార్చి 29న నిర్వహించనున్న ప్లాటినం జూబ్లీ వేడుకలలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్,ఎన్‌పీడీసీఎల్ సీఎండీ లను సంఘం నాయకులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు జి. మహేందర్ రెడ్డి,మేకల అక్షయ్ కుమార్, కె.వెంకటేశ్వర్లు,పి. ఆనంద్ కుమార్,దొడ్డిపల్లి కుమార్, యం.భిక్షపతి, యం.ప్రకాశ్, బి.విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ చౌరస్తాలో "జోట'ప్రతిమ ప్రతిష్టాపన

**నేతన్నలకు అరుదైన గౌరవం**



రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి 23 (వాయిస్ టుడే); సిరిసిల్ల నేతన్న లకు అరుదైన గౌరవం దక్కింది. నేత వృత్తి కి ఆధారమైన "జోట "ప్రతిమను చేనేత కు పుట్టినిల్లు రెండో సోలాపూర్ గా ప్రసిద్ధి గాంచిన సిరిసిల్ల లో కలెక్టరేట్ చౌరస్తా వద్ద ప్రతిష్ఠించారు. సిరిసిల్ల పద్మశాలీ ల కులవృత్తి అయిన చేనేతకు సంబంధించి అరుదైన గౌరవం లభించింది. చేనేత వృత్తి పై ఆధార పడిన పద్మశాలీల ఆత్మగౌరవ ప్రతీక గా నిలబెట్టింది. కలెక్టరేట్ చౌరస్తాలో ఏ విగ్రహాన్ని ప్రతిష్టిస్తారో... అనే విషయాన్ని ప్రభుత్వ యంత్రాంగం గోప్యం గా ఉంచుతూ వచ్చింది. ఉగాది పండుగ ను పురస్కరించుకుని సిరిసిల్ల కు పేరు తెచ్చే విధంగా ఉగాది కానుక గా పద్మశాలీ ల ఆత్మగౌరవ ప్రతీకైనా (జోట) నాడెను చౌరస్తా లో ప్రతిష్టించడం పై పద్మశాలీలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అదే విధంగా ప్రభుత్వం ఎప్పటికీ నేత కార్మికులకు ఉపాధి కలిగేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందని పలువురు చేనేత సమస్యల్ని దృష్టిలో పెట్టుకుని వారి అభిప్రాయాల ను వ్యక్త పరుస్తున్నారు.



## ప్రతి ఒక్కరు సైబర్ అవేర్నెస్ కలిగి ఉండాలి

**ఐపీఎస్ సోహం**

ఆసిఫ్ నగర్,మార్చి23(వాయిస్ టుడే): దేశంలో జరుగుతున్న సైబర్ మోసాల వల్ల ఎంతో మంది నష్టపోతున్నారని,కావున ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన కలిగివుండాలని ఐపిఎస్ అధికారి సోహం ప్రజలకు సూచించారు. కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్ గ్రామంలో సిఐ బిల్లా కోటేశ్వర్ తో కలిసి సైబర్ అవేర్నెస్ పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఐపిఎస్ అధికారి సోహం మాట్లాడుతూ ఇంటర్నెట్ వినియోగం పెరగడం వల్ల ప్రతి చెల్లింపులకు డిజిటల్ ప్లాట్ ఫారంలు వినియోగించడాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు,మొబైల్ ఫోన్ లకు ఓటీపీలు పంపిస్తూ బ్యాంకు ఖాతాల నుండి డబ్బులు సోనిలిస్తున్నారని,కావున అపరిచిత వ్యక్తులకు ఎవరికి ఓటీపీ చెప్పకూడదన్నారు.వాట్సాప్ మెసేజ్ లకు లింక్ లు పంపిస్తున్నారని అనుకోకుండా వాటిని క్లిక్ చేస్తే మొబైల్ ఫోన్ లు హ్యాక్ అయ్యి సైబర్ నేరగాళ్ల చేతిలోకి మన బ్యాంకు వివరాలు వెళతాయని కావున తెలియని వ్యక్తుల నుండి వచ్చిన లింక్ లు ఓపెన్ చేయవద్దన్నారు.ఈ మధ్య కాలంలో యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని,ఎవరైనా మత్తు పదార్థాలు తీసుకున్న, వాటిని విక్రయిస్తున్న వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.సిఐ బిళ్ళ కోటేశ్వర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవినిస్తూ పట్టి బడితే వారి జీవితాలు నాశనమవుతాయని కావున ఎవరైనా మత్తు పదార్థాలు సేవించినా,వాటిని విక్రయించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.మైనర్ బాలికలను వేధించే వారిపైన చర్యలు తీసుకుంటామని అన్నారు.గ్రామంలో గ్రానైట్ పరిశ్రమలో పని చేయడానికి వివిధ రాష్ట్రాలనుండి వచ్చే కార్మికులు వస్తున్నారని,కావున వారి వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంస్థ యజమానులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంచాల ఆంజనేయులు,ఉపసర్పంచ్ బూస కరుణాకర్,పాలక వర్గ సభ్యులు, గ్రామ నాయకులు జిందం సుకుమార్, బ్లూ కోట్ పోలీసు అధికారి కే మహేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.




## భగత్ సింగ్‌కు భారతరత్న ప్రకటించాలి

**విప్లవ వీరులకు ఘన నివాళులు**

రాజన్న సిరిసిల్ల మార్చి 23 (వాయిస్ టుడే): భారత స్వాతంత్ర్య సమర యోధుల భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95 వ వర్ధంతి సందర్భం గా ఏఐఎస్ఎఫ్, ఏఐటియుసి, డిఎచ్ పిఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి ఆధ్వర్యం లో జిల్లా కార్మిక భవనం కార్యాలయం లో భగత్ సింగ్ ఫోటో కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి కడారి రాములు , ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ మాట్లాడుతూ, విప్లవ వీరుల ఆలోచనలు కేవలం స్ఫూర్తి మాత్రమే కాకుండా, శోషణ, దోపిడీకి వ్యతిరేకంగా నిరంతర పోరాటానికి మార్గదర్శకాలని, సమానత్వం సామాజిక న్యాయం సాధన కోసం విద్యార్థులు, యువత విప్లవ మార్గంలో ముందుకు రావాల్సిన చారిత్రాత్మక అవసరం ఉందన్నారు. అన్యాయం, అసమానతలపై మౌనం కాకుండా ప్రతిఘటననే తమ స్వరంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. విప్లవ సిద్ధాంతాలతో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులంతా సంకల్పం తో పోరాడాలని తెలిపారు. భగత్ సింగ్ కు భారత రత్న ప్రకటించాలని, భగత్ సింగ్ జయంతి, వర్ధంతిని కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికం గా నిర్వహిం చాలి అన్నారు.భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ అమలు చేయాలి.హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై భగత్ సింగ్ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి.భగత్ సింగ్ జీవిత చరిత్ర ను పాఠ్యాంశాల్లో చేర్చాలి. అలాగే కార్మిక చట్టాలను అమలు చేయకుండా అదని అంబానీలకు అండగా కేంద్ర ప్రభుత్వం వహిస్తుం దన్నారు. యువత భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.పైన పేర్కొన్న డిమాండ్ల సాధన కోసం ఏఐఎస్ఎఫ్ , ఏఐటియుసి శక్తి వంచన లేకుండా భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు, డిఎచ్ పిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి గజ్జెల ప్రభాకర్, తొడేటి పవిత్ర, ఉపాధ్యక్షుడు దుంద్రపల్లి రవీందర్, ఏఐఎస్ఎఫ్ ఉపాధ్యక్షురాలు శ్రీహారిక ఏఐటియుసి నాయకులు వడ్డేపల్లి లక్ష్మణ్ , అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



## 'చలో అసెంబ్లీ'కి తరలి వెళుతున్న బిజెపి నేతల అరెస్ట్

కరీంనగర్,మార్చి 23(వాయిస్ టుడే): కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు చలో అసెంబ్లీకి పిలుపునిచ్చిన నేపథ్యంలో కరీంనగర్ బిజెపి జిల్లా నేతలు తరలి వెళుతున్న క్రమంలో పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు.బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్ ను ముందస్తుగా కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు నేతృత్వంలో చలో అసెంబ్లీ ప్రోగ్రామ్ శాంతియుతంగా చేపట్టడానికి బిజెపి నేతలు బయలుదేరితే పోలీసులు జిల్లావ్యాప్తంగా ఎక్కడికక్కడ నాయకులు కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. రెండున్నరేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను,ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను నెరవేరలేదని మండిపడ్డారు.బడ్జెట్లో విద్య, వైద్య రంగాలకు నామమాత్రంగానే నిధులు కేటాయించి చేతులు దులుపుకుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అవినీతి,అరాచక,కమిషన్ల పాలన కొనసాగిస్తుందని ఆయన ఈ సందర్భంగా త్రీవ వ్యాఖ్యలు చేశారు. బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాసు ను పట్టణ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

# సీతారాముల కళ్యాణ మహోత్సవాలకు ఏర్పాట్లు చేయండి

## నగర మేయర్ కొలగాని శ్రీనివాస్




కరీంనగర్,మార్చి 23(వాయిస్ టుడే): సీతారాముల కళ్యాణ మహోత్సవాలకు నగరపాలక సంస్థ ద్వారా ఏర్పాట్లు చేస్తున్నట్లు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ లోని 10 వ డివిజన్ కోతిరాంపూర్ గిద్దె పెరుమాండ్ల దేవాలయాన్ని సందర్శించారు.స్థానిక కార్పోరేటర్ కొమురయ్య,పలువురు కార్పోరేటర్లతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.మరో వైపు 15 డివిజన్ చింతకుంటలో హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ ఆవరణలో ఎంపి నిధులతో నూతన బోర్ నిర్మాణంకు స్థానిక కార్పోరేటర్ గడ్డి ప్రదీప్ తో కలిసి భూమీ పూజ చేశారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్, సానిటేషన్ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది.సమావేశంలో శ్రీరామ నవమి పర్వదినాన ప్రధాన దేవాలయాల్లో జరగబోయే సీతారాముల కళ్యాణ మహోత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లు,చేపట్టే పారిశుధ్య కార్యక్రమాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించి,పలు సలహాలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ 27 వ తేదీన నగర వ్యాప్తంగా ప్రధాన దేవాలయాల్లో జరగబోయే సీతారాముల కళ్యాణ మహోత్సవాలకు నగరపాలక సంస్థ ద్వారా ఏర్పాట్లు చేయాలని 66 డివిజన్ లలో దేవాలయాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. కళ్యాణ మహోత్సవాలు జరిగే ప్రధాన ఆలయాల్లో ఇంజనీరింగ్, సానిటేషన్ పరంగా చేయాల్సిన కార్యక్రమాలను నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.కళ్యాణ మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రధానంగా ఆలయాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో కార్మీకులతో దేవాలయాల పరిసరాలను పరిశుభ్రం చేయించాలన్నారు.డివిజన్ల వారిగా కార్మీకులతో కలుపు మొక్కలు,చెత్త తొలగించి ఆలయంలో ఏమైనా చదును కార్యక్రమాలు చేయాల్సి ఉంటే వాటిని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.వాటర్ ట్యాంకర్ల సహాయంతో ఆలయాల వద్ద భక్తులకు నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సై,జవానులు మీ డివిజన్ పరిధిలో సీతారాముల కళ్యాణ కార్యక్రమాలు జరిగే చోట మెరుగైన పారిశుధ్య పనులు నిర్వహించాలని అన్నారు.ఎక్కడ చెత్త కనబడకుండ ఆలయ పరిసరాలను శుభ్ర పరుచాలని ఆదేశించారు.అన్నదానం లాంటి కార్యక్రమాలు జరిగే చోట రిక్షాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఇంజనీరింగ్ విభాగం నుండి ఆలయాల వద్ద వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేసి నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.కళ్యాణ మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అంతే కాకుండా నగర పారిశుధ్య పనుల పై కూడ ప్రత్యేక దృష్టి పెట్టాలని పారిశుధ్య పనులు మెరుగ్గా చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు జరిగే డోర్ టూ డోర్ చెత్త సేతరణ సక్రమంగా జరిగేలా ఎస్సై లు,జవానులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి ఇంటి నుండి చెత్తను వేరు వేరుగా సేకరించాలన్నారు.స్వచ్ఛ్ ఆటోలు ప్రతి ఇంటి నుండి చెత్తను సెగ్రిగేషన్ చేసి సేకరిస్తున్నారా తనిఖీ చేయాలని ఆదేశించారు.నగర పారిశుధ్య నిర్వహణలో ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ దిలీప్ కుమార్, ఎస్ఈ రాజ్ కుమార్,ఈఈ సంజీవ్ కుమార్,ఎంహెచ్ఓ సుమన్,డీఈలు దేవేంధర్,అరుణ్ కుమార్,ఓం ప్రకాష్, వెంకటేశ్వర్లు,ఏఈలు,సానిటేషన్ ఎస్సై లు,జవానులు పాల్గొన్నారు.




## భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిస్తాం

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

కరీంనగర్,మార్చి 23(వాయిస్ టుడే): దేశ దాస్య విముక్తి కోసం చిరుప్రాయంలోనే ఉరి కొయ్యలను ముద్దాడిన సాహిబ్ భగత్ సింగ్ స్ఫూర్తితో జిల్లాలో ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని గీత భవన్ చౌరస్తాలో భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,కొవ్వొత్తులతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో అతి చిన్న వయసులో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఈ దేశం నుండి వెళ్లిపోవాలని ఉద్యమించిన గొప్ప విప్లవ వీర కిశోరమన్నారు.1931 మార్చి 23న భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవులను ఉరి తీసిన రోజు అని గుర్తు చేశారు.వారి ప్రాణ అర్పణతో దేశ ప్రజలు యావత్తు ఉత్తేజితులై స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడారని గుర్తు చేశారు.స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం కోసం ఆనాడే నినదించిన గొప్ప ప్రజ్ఞాశీలి భగత్ సింగ్ అని కొనియాడారు.సంపూర్ణ స్వాతంత్రం కోసం,దోపిడీ లేని,ఆర్థిక అసమానతలు లేని నవ సమాజం కోసం కృషి చేశారన్నారు. ఇంకిలాబ్ జిందాబాద్ నినాదంతో యువతను పోరాటాల వైపు మళ్ళించారన్నారు. సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా గొంతెత్తిన దార్శనికుడు భగత్ సింగ్ అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోరుకునేవారు దేశవ్యాప్తంగా భగత్ సింగ్,రాజ్గురు,సుఖ దేవుల వర్ధంతి జరుపుకుంటు న్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.వారి వర్ధంతిలు, జయంతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించా లన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో ఆర్థిక అసమానతలు పెంచి పోషిస్తుందన్నారు. దేశభక్తి ముసుగులో కులాల మధ్య మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడు తుందన్నారు.నాడు దేశం కోసం అనేకమంది ప్రాణాలర్పిస్తే నేటి బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు దేశ సంపదను అప్పగిస్తుందన్నారు.భగత్ సింగ్ స్ఫూర్తితో దోపిడీ లేని, అసమానతలు లేని నవ సమాజం కోసం ఉద్యమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడి కందుల సత్యం,జి బీమా సాహెబ్,జిల్లా కమిటీ సభ్యులు డి నరేష్ పటేల్,నాయకులు వడ్ల రాజు,తిప్పారపు సురేష్,గజ్జల శ్రీకాంత్,కవంపల్లి అజయ్,గాజుల కనకరాజు,కండె రాజు,అరవింద్, ప్రకాష్,విజయ్,నవీన్,అజయ్, ఆకాష్,రాకేష్,సందేశ్, నరేష్,సాయి పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య అమరవీరులకు ఘనంగా నివాళులు



తిమ్మాపూర్, మార్చి 23(వాయిస్ టుడే): స్వాతంత్ర్య సంగ్రామ పోరాటం బ్రిటీష్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒకేసారి ఉరితీయబడ్డ ముగ్గురు అమరవీరులకు బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ ప్రభుత్వం తో పోరాటం చేస్తూ పట్టుబడిన భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లను మార్చి 23 న ఒకేసారి ఉరితీసిన రోజని పేర్కొన్నారు.భారత ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం వారి త్యాగాలను ప్రజలకు తెలిసేలా షహీద్ దివస్ పేరుతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని అన్నారు.వారి యొక్క దేశభక్తి అమూల్యమైనదని అన్నారు. వారి త్యాగాలను విస్మరించకుండా,ఆశయాల సాధనలో యువత నడుంబిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీటీసి ఎడ్ల జోగిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,మండల ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, బిజెవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్,కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్,ఓబీసి జిల్లా అధికార ప్రతినిధి రాజు గౌడ్,మండల కార్యదర్శి జంగ సునీల్ రెడ్డి,రేగూరి సుగుణాకర్, వేల్పుల ఓదయ్య,కిన్నెర ముత్తిలింగం,గొల్లపల్లి యాదగిరి, దూల్గుంటి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## వేములవాడలో శ్రీ రామ నవమి కళ్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

వేములవాడ, మార్చి 23 (వాయిస్ టుడే):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో ఈ నెల 27-03-2026 శుక్రవారం జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.ఈసారి ఆలయ పార్కింగ్ ప్రాంగణం లో ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన శివార్చన వేదిక పై శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. భక్తులు సౌకర్యంగా కళ్యాణోత్సవాన్ని వీక్షించేందుకు 15 సెక్టార్లుగా విభజించి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమాన్ని భక్తులు స్పష్టం గా వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే భద్రతా దృష్ట్యా బ్యారికేడ్లు, ఏర్పాటు చేయడంతో పాటు భక్తులు నడవడానికి గ్రీన్ మ్యాట్లు పరచనున్నారు.భక్తుల కోసం త్రాగునీరు, మజ్జిగ వంటి పానీయాలు అందు బాటు లో ఉంచ నున్నారు. కళ్యాణోత్సవం అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు.అదే విధంగా ఎండ తీవ్రతను దృష్టి లో ఉంచుకుని చలువ పందిళ్లు, టెంట్లు, విద్యుత్ దీపాలు, కూలర్లు ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు స్వామి వారి అన్నప్రసాదం పంపిణీ కూడా నిర్వహించనున్నారు.

# బడ్జెట్‌లో ప్రభుత్వాలు బీసీలకు మొండిచేయి

### రేవంత్ సర్కార్‌పై
### టీఆర్పీ నాయకుల ఆగ్రహం

### జిల్లా నాయకత్వంతో నల్ల బ్యాడ్జీలతో
### ధర్నాలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి




కరీంనగర్,మార్చి 23(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో బీసీలకు తగిన నిధులు కేటాయించలేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యవర్గం మరియు రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా హాజరయ్యారు.పార్టీ నాయకులు కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి,కండ్లకు గంతలు కట్టుకొని నగరంలో గితభావన్ చౌరస్తా నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించే ప్రయత్నం చేశారు. పోలీసులు అప్రమత్తమై పార్టీ నాయకులను కార్యకర్తలను అరెస్ట్ చేసి నగరంలో ఉన్న సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ కి తరలించారు.అనంతరం టీఆర్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మీడియా తో మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్‌లో బిసిలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని,అట్టి దొంగ హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందనే విషయాన్ని రేవంత్ గుర్తుతెచ్చుకోవాలని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రతి ఏడాది బీసీల అభివృద్ధికి 20,000 కోట్లు కేటాయిస్తామని ప్రకటించినప్పటికీ,ప్రస్తుత బడ్జెట్‌లో కేవలం 12,000 కోట్లకే పరిమితం చేయడం అన్యాయమని,బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని చెప్పి పక్కన పెట్టడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.గత కొన్నేళ్లుగా రాష్ట్రంలో 60శాతం ఉన్న బీసీలకు బడ్జెట్‌లో కేవలం 3.86శాతం మాత్రమే కేటాయించి అందులో పక్కా ఖర్చు చేసేది 1శాతం మాత్రమే అని చెప్పుకొచ్చారు.అధిక శాతం ఉన్న బిసిలకు బడ్జెట్ విషయంలో న్యాయానికి విరుద్ధమని మండిపడ్డారు.బిసిలకు 51 శాతం బడ్జెట్ కేటాయించాల్సి ఉండగా,ప్రభుత్వం కేవలం అంకెల గారడీతో ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. రాష్ట్ర క్యాబినెట్‌లో బీసీలకు సరైన ప్రాతినిధ్యం లేదని,16 మంది మంత్రుల్లో కేవలం ముగ్గురు మాత్రమే బీసీ వర్గానికి చెందినవారని పేర్కొన్నారు.అదే సమయంలో తక్కువ శాతం ఉన్న వర్గాలకు అధిక ప్రాతినిధ్యం ఇవ్వడం అన్యాయమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాన్నీ నడిపించే రవ్వంత రెడ్డికి సిగ్గుశేరం ఉంటే బిసిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని పక్షాన తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతామని మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ధ్యక్షులు గంగిపెల్లి అరుణ,వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా,జిల్లా ఉపాధ్యక్షుడు ఇరగదిండ్ల సురేశ్,మైనార్టీ ప్రెసిడెంట్ వాజిద్,ప్రధాన కార్యదర్శి అంకుష్,యూత్ ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీకాంత్,టౌన్ ప్రధాన కార్యదర్శి ఎగుర్ల రమేష్,మండల అధ్యక్షులు ఓర్సు రాజు,చెరుకు పైడయ్య,అమ్మిగళ్ల కుమార్,కిరణ్,ఇశ్రత్ శవాలి,కనుమల సరిత,విమల,చిగుర్ల మోహన్,కోట సమ్మయ్య,కొప్పుల వెంకటేష్, ఓర్సు కార్తీక్,దండుగల మోహన్,సల్లంగుల రాము, కృష్ణ, సత్తిష్, విజయ్,వంశీ పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టుకు ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు



సిరిసిల్ల మార్చి 23 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని ప్రధాన న్యాయస్థానానికి గుర్తు తెలియని వ్యక్తుల నుంచి ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చిందని. కోర్టు అధికారిక ఈ-మెయిల్ కు పంపిన సందేశం లో దుండగులు కోర్టు ప్రాంగణం లో బాంబు పెట్టినట్లు, అది పేల్చివేస్తామని హెచ్చరించినట్లు ఉండగా సంఘటనా స్థలానికి చేరుకుని కోర్టు ప్రాంగణాన్ని పూర్తి గా తమ ఆధీనంలోకి తీసుకొని తదుపరి చర్యగా డాగ్ స్క్వాడ్ మరియు బాంబు డిస్పోజల్ బృందాలు రంగం లోకి దిగి కోర్టు గదులు, పరిసర ప్రాంతాలు, వాహనాల పార్కింగ్ ప్రాంతాల్లో గంటల తరబడి విస్తృతంగా తనిఖీ లు నిర్వహించినట్లు పరిస్థితిని పూర్తిగా అదుపులోకి తీసుకుని భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశామని తెలిపారు. తనిఖీ లలో బాంబు కి సంబందించిన ఎలాంటి ఆనవాళ్ళు కానీ ఎలాంటి అనుమానాస్పద వస్తువులు కానీ కన్పించలేదు. తదుపరి ఇదే విషయంలో కోర్ట్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చీ.సత్యనారాయణ మూర్తి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంబించినట్లు గా సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ చీ. శ్రీనివాస్ తెలిపారు.

## సిరిసిల్ల 26వ వార్డు కౌన్సిలర్ ఔదర్యం



రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి 23 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని 26 వ వార్డు లో నివాసం ఉంటున్న రెడ్డిమల్ల దయాకర్ -ప్రియాంక యొక్క చిన్న కూతురు అనారోగ్య సమస్య తో బాధ పడుతున్న విషయం వార్డు కౌన్సిలర్ భార్య నెల్లుట్ల లలిత కి తెలుపగ సమస్య ను లలిత కౌన్సిలర్ నెల్లుట్ల నరేష్ కి వివరించగా స్పందించి, చిన్న పాప ఆరోగ్య ఖర్చుల నిమిత్తం 10,000/-పది వేయిల రూపాయలు ,25 కేజీల రైస్ బ్యాగ్ వారి తండ్రి నెల్లుట్ల కనకయ్య చేతుల మీదు గా వారి కుటుంబ సభ్యుల కు అందించారు. ఇట్టి కార్యక్రమం లో స్థానిక మహిళలు, బిఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.



## సిద్ధిపేట జిల్లాలోని రైతులకు "రైతు భరోసా" నిధుల విడుదల

వేములవాడ మార్చి 23 (వాయిస్ టుడే); తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సిద్ధిపేట జిల్లా నర్మెట్ట లో ఏర్పాటు చేసిన రాష్ట్ర "రైతు భరోసా" నిధులను 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం లో రైతాంగానికి పెట్టుబడి సాయం కింద 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో 3,600 కోట్లు నిధుల ను విడుదల చేశారు..రైతుల ఖాతాల్లో నిధులు జమ కావడం తో రైతులంతా సంతోషం వ్యక్తం చేశారు.45 రోజుల్లోగా 9 వేల కోట్ల రూపాయలు రైతులందరి ఖాతాల్లో నిధులు చేరిపోతాయని ప్రకటించడం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాష్ట్ర ప్రభుత్వ విప్ లు, శాసన సభ్యుల తో కలసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకం గా కలసి పుష్పగుచ్చం అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




## కరీంనగర్ ఆదర్శ నగర్‌లో ఘనంగా ఈద్ మిలాప్

కరీంనగర్,మార్చి 23(వాయిస్ టుడే): ఈద్ పర్వదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పట్టణం ఆదర్శనగర్ లో బిజెపి మైనార్టీ మోర్చా నాయకులు మొహమ్మద్ బషీరుద్దీన్, మొహమ్మద్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తూ, సామరస్యానికి ఈద్ మిలాప్ ఈ ప్రోగ్రాం ద్వారా సందేశాన్ని అందించింది.హిందూ,ముస్లిం సమాజాలకు చెందిన అనేక మంది ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, సోదరభావం సామరస్యాన్ని ప్రతిబింబించారు.ఈ కార్యక్రమానికి నగరంలోని ప్రముఖులు,కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు,ప్రముఖ సామాజిక సేవకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.హిందూ,ముస్లిం సమాజాలకు చెందిన అనేక మంది ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, సోదరభావం మరియు సామరస్యాన్ని ప్రతిబింబించారు.ఈ సమావేశంలో శాంతి,ఐక్యత మరియు పరస్పర గౌరవం వంటి విలువలను ప్రతిపాదించారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు హాజరైన అతిథులందరికీ హృదయపూర్వక స్వాగతం పలికారు.నగర ప్రముఖులు,కార్పొరేటర్లను శాలువాలతో సన్మానించారు.ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మహమ్మద్ బషిరోద్దీన్, మహమ్మద్ అజారుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం 24 మార్చి 2026



## స్కాలర్షిప్స్ విద్యార్థులకు భిక్ష కాదు.. విద్యార్థుల హక్కు

**ఎబివిపి కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు**

కరీంనగర్, మార్చి 23(వాయిస్ టుడే): పెండింగ్ లో ఉన్న 9,500 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని బొమ్మకల్ బైపాస్ రోడ్‌లో ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి రాస్తారోక్ నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న విద్యార్థులకు స్కాలర్షిప్ ఇవ్వకపోవడం సిగ్గుచేటని అని అన్నారు. విద్యాశాఖలో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కనీసం 15శాతం బడ్జెట్ కేటాయించకుండా విద్యారంగాన్ని నాశనం చేసే కుట్ర చేస్తున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా కమీషన్ నివేదికను తిరస్కరించాలని, పెంచిన ఇంజనీరింగ్ ఫార్మా కళాశాలలలో ఫీజుల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలనీ విద్యాశాఖకు ఇప్పటివరకు పూర్తిస్థాయి మంత్రి లేకపోవడంతో విద్యారంగానికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే విద్యాశాఖమంత్రిని నియమించి విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ నందు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళి, నగర కార్యదర్శి యోగేష్,శివ, ఆకాష్,అజయ్,యశ్వంత్,కాఫీ, నాగరాజ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మర్రి వెంకటస్వామి, కంది రవీందర్ రెడ్డి, గరిగె శారదలు సిపిఐ నుండి సస్పెండ్

**సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**



కరీంనగర్,మార్చి 23(వాయిస్ టుడే): భారత కమ్యూనిస్టు పార్టీ.సిపిఐ. నుండి మర్రి వెంకటస్వామి,కంది రవీందర్ రెడ్డి,గరిగె శారదలను సస్పెండ్ చేస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ లోని సిపిఐ కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టేకుమల్ల సమ్మయ్య అధ్యక్షతన కార్యవర్గ,కౌన్సిల్ సమావేశం జరిగిందని,సమావేశంలో జిల్లాలో పార్టీ నిర్మాణం ప్రజాసంఘాల నిర్మాణంపై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని,పార్టీ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ,పార్టీ నాయకుల మధ్య విభేదాలు సృష్టిస్తూ నిర్మాణాన్ని దెబ్బతీస్తున్నందున మర్రి వెంకటస్వామిని,పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి, నిర్ణయాలను అతిక్రమించినందున కంది రవీందర్ రెడ్డి,గరిగె శారదలను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సమావేశంలో సభ్యులందరి ఏకగ్రీవ తీర్మానం మేరకు ముగ్గురిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. ఇక నుండి సిపిఐ పార్టీ కి మర్రి వెంకటస్వామి,కంది రవీందర్ రెడ్డి,గరిగె శారదకు ఎలాంటి సంబంధం లేదని,ఎక్కడైనా పార్టీ పేరు చెప్పి కార్యక్రమాలు చేసినట్లు పార్టీ దృష్టికి వస్తె వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సమావేశం తీర్మానం చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు.

## దత్తత ఉత్తర్వులు అందించిన జిల్లా కలెక్టర్



కరీంనగర్,మార్చి23(వాయిస్ టుడే): పట్టణంలోని అధీనంలో ఉన్న అనాధ పిల్లలను మేడ్చెల్ దంపతులకు మరియు ఆంధ్రప్రదేశ్ కు చెందిన దంపతులకు పిల్లలకు చట్టబద్ద మైన దత్తత ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ చిత్రా మీశ్రా అందించారు. ఈ సందర్భంగా పిల్లలు లేని దంపతులు చట్టబద్ద మైన దత్తత తీసుకోవాలని తెలిపారు. దత్తత తీసుకోవాలనుకునేవారు పూర్తి సమాచారం నిమిత్తం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం,జిల్లా పరిషత్ నందు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి యం.సరస్వతి,శిశు గృహ (ఇంచార్జ్)అపూర్వ, జె.తిరుపతి,మునిగంటి రాజ్ కుమార్,సాదినేని రమేష్ పాల్గొన్నారు.



## రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్

కరీంనగర్,మార్చి23 (వాయిస్ టుడే):మానకొండూరు మండలం ఈదులగట్టెపల్లి వద్ద ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వీస్ రోడ్డు నిర్మించే అంశంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ సర్వీస్ రోడ్డు నిర్మించే అంశంపై సాధ్యా సాధ్యాలపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ ఆర్డిఓ మహేశ్వర్ నేషనల్ హైవే అథారిటీ అధికారులు స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# యుద్ధాలు, దాడుల నియంత్రణకు అంతర్జాతీయ స్థాయిలో చర్చలు జరగాలి

**దేశ ప్రధాని నరేంద్ర మోడీ చొరవ తీసుకోవాలి**

**సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**




కరీంనగర్,మార్చి 23(వాయిస్ టుడే): ప్రపంచ వ్యాప్తంగా ఒక దేశంపై మరొక దేశం యుద్ధాలు,దాడులు చేయకుండా జరగాలంటే అంతర్జాతీయ స్థాయిలో చర్చలు జరగాలని, తక్షణమే ఐక్యరాజ్యసమితి చొరవ తీసుకోవాలని అదే స్థాయిలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ చొరవ తీసుకోవాలని సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హితవు పలికారు. కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు టేకుమల్ల సమ్మయ్య అధ్యక్షతన జరిగిందని జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ దేశాలు జరుపుతున్న బాంబుల దాడుల రోజు రోజుకు తీవ్రతరం అవుతున్నాయని, దాని వల్ల అంతర్జాతీయ స్థాయిలో చమురు,గ్యాస్ కొరత ఏర్పడుతుందని,వంట గ్యాస్ ను బ్లాక్ మార్కెట్ కు తరలించి కొరత సృష్టించి ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారం పడుతుందని,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌ల కొరత లేకుండా చేయాలని, ప్రధాని నరేంద్ర మోడీ కూడా బాంబుల దాడుల నియంత్రణకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో సంప్రదింపులు చరపాలని వెంకటరెడ్డి హితవు పలికారు. పార్లమెంటు సమావేశాల్లో అత్యధిక రోజులు పాల్గొన్నానని గొప్పలు చెప్పుకునే ప్రధాని మోడీ దేశ ప్రజల ప్రయోజనాల గురించి ఏం చేశాడో చెప్పాలని,దేశంలో నిరుద్యోగం రూపుమాపలేదని, నల్లధనం వెలికి తీయలేదని,బీజేపీ ప్రభుత్వ హయంలో ప్రభుత్వరంగ సంస్థలు నిర్వీర్యం అయ్యాయని, కార్పోరేట్ సంస్థలు బాగుపడ్డాయని, ఆదానీ,అంబానీల ఆస్తులు పెరిగాయని పేదల బ్రతులు మారలేదని ఆరోపించారు. దేశంలో ఐదు రాష్ట్రాలలో ఉన్న ఎన్నికలను దృష్టిలో బీజేపీ ప్రభుత్వం నిత్యవసర ముడిసరుకుల మీద దృష్టి పెట్టలేదని లేదంటే ఇప్పటికే దేశ ప్రజలపై భారీగా భారం మోపేదనీ వెంకటరెడ్డి ఆరోపించారు. సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకుని భారత దేశ రాజకీయాలలో క్రియాశీల పాత్ర పోషిస్తున్న సందర్భంగా ప్రజలకు మరింత చేరువ కావడం కోసం ఏప్రిల్ నెలలో ఇంటింటికి సిపిఐ అనే నినాదంతో ప్రజల వద్దకు వెళ్ళే కార్యక్రమానికి శ్రీకారం చుట్టమని రాష్ట్ర వ్యాప్తంగా ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో సీపీఐ నీ బలోపేతం చేయడం కోసం పార్టీ సభ్యత్వాన్ని పెంచుకోవాలని,ప్రజా సంఘాలను అన్ని గ్రామాల్లో మండలాల్లో విస్తరించి మహాసభలు జరుపుకోవాలని శ్రీనివాస్ సూచించారు. ఈ సమావేశములలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు పొనగంటి కేదారి,అందె స్వామి, కొయ్యడ సృజన్ కుమార్,బోయిని అశోక్,గూడెం లక్ష్మి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి,బత్తుల బాబు,టేకుమల్ల సమ్మయ్య,నాగెల్లి లక్ష్మారెడ్డి,బోయిని తిరుపతి,పిట్టల సమ్మయ్య న్యాలపట్ల రాజు,జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.




## షాహిద్ దివస్ పాదయాత్ర

కరీంనగర్,మార్చి23(వాయిస్ టుడే): మార్చే 23 షాహిద్ దివాస్ పాదయాత్రను పురస్కరించుకొని మేరా యువభారత్, కరీంనగర్ మరియు ఎస్ఆర్ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సహకారంతో ఎస్ఆర్ఆర్ కళాశాలలో షాహిద్ దివాస్ సందర్భంగా సుఖదేవ్,భగత్ సింగ్,రాజ్ గురుకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిస్టిక్ట్ యూత్ ఆఫీసర్,మేరా యువభారత్ కరీంనగర్ ఏం.వెంకట రాంబాబు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ వారి చేతిలో మరణించిన భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవుల త్యాగాలను భారత దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన వారి దేశభక్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు కార్యక్రమ అతిధుల చేత బహుమతి ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి వి.సాగరిక, ద్వితీయ బహుమతి కే. హాసిని,తృతీయ బహుమతి ఎల్. వైష్ణవి బహుమతులు పొందినారు. తరవాత ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రాంగణం నుండి పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మై భారత్ కరీంనగర్ ప్రోగ్రాం అధికారిబి. రవీందర్,ఎస్ ఆర్ ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి రాజయ్య,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లు ఎలిజిబెత్ రాణి, డాక్టర్ కే అర్జున్,టి వెంకటేశ్వర్లు,స్టాప్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ సోమ నరసయ్య,సత్య ప్రకాష్ పాల్గొన్నారు.



## పదో తరగతి పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కరీంనగర్, మార్చి23(వాయిస్ టుడే): నగరంలోనిసప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తిరుమల నగర్ లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న ఇంగ్లీష్ పరీక్షల సరళిని పరిశీలించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులు సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు,ప్రథమ చికిత్స, మందులు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. తరగతి గదిలో తగిన వెంటిలేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న తప్పిదానికి అవకాశం ఇవ్వకుండా విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(కుమర్వాడి), సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తనిఖీ చేశారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు తగిన సూచనలు చేశారు. పదవ తరగతి పరీక్షలు పక్కాగా నిర్వహించాలని,ఎక్కడా తప్పులు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వసతులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో వేములవాడ అభివృద్ధి

**80 లక్షల తో షాదీఖానా నిర్మాణం: పుల్కం రాజు**

**షాదీఖానా స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్..**

**సకల వసతుల తో నిర్మాణం చేపడతామని వెల్లడి.**



వేములవాడ, మార్చి 23 (వాయిస్ టుడే); వేములవాడ పట్టణాభివృద్ధి లో భాగం గా ముస్లిం సోదరుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం షాదీఖానా నిర్మాణానికి 80 లక్షల రూపాయలను మంజూరు చేసింది. ఈ నేపథ్యం లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు క్షేత్ర స్థాయి లో పర్యటించి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భం గా ముస్లిం మైనార్టీ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ అక్రమ్, ఇతర మత పెద్దల తో సమావేశ మై వారి సలహాలు, సూచనలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ మరియు సహకారం తో పట్టణం లో అభివృద్ధి పనులు వేగంగా జరుగు తున్నాయని, అందు లో భాగం గానే మైనార్టీల చిరకాల కోరిక అయిన షాదీఖానా కు నిధులు మంజూర య్యాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారం తో అన్ని హంగులతో, సకల వసతుల తో ఈ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, పట్టణ అభివృద్ధి లో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఐజు) వరుణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, 25వ వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ, ముస్లిం మైనార్టీ కమిటీ నాయకులు మరియు పలువురు మత పెద్దలు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్, మార్చి 23(వాయిస్ టుడే): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 233 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని,పెండింగ్ లో ఉంచవద్దని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్ష్మీ కిరణ్,ఆర్డీవోలు మహేశ్వర్,రమేష్ బాబు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ముందస్తు జన్మదిన వేడుకలు



వరంగల్ ( వాయిస్ టుడే) మార్చ్ 23 : సినీ హీరో రామ్ చరణ్ బర్త్ డే సెలబ్రేషన్స్ వేడుకలను నగర పరిధిలోలోని వసంతపూర్ గవర్నమెంట్ స్కూల్లో వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొక్క నిరంజన్ టౌన్ అధ్యక్షులు కట్కూరి శివ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిది గా ఆల్ ఇండియా చిరంజీవి ఫాన్స్ ఉపాధ్యక్షులు కరాటే ప్రభాకర్ హాజరై నారు. ఈ కార్యక్రమం లో చిరంజీవి యూవత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెడద వీరన్న సాయి ధరమ్ తేజ్ రాష్ట్ర అధ్యక్షులు నాంపల్లి రవీందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్లం అనిల్ అల్లు అర్జున్ వరంగల్ డిస్టిక్ వైడ్ ఫ్యాన్స్ ఎండి గౌస్ వరుణ్ తేజ్ జిల్లా అధ్యక్షులు కట్కూరి వంశీ,గోపి, రవితేజ సతీష్,సుమన్ చరణ్ సాయి, కిరణ్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు నిర్వహించిన ఆత్మీయ సన్మాన మహోత్సవం



సిరిసిల్ల, మార్చి 23 (వాయిస్ టుడే) సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి ముఖ్య అతిథులుగా వైస్ చైర్మన్, దార్ల సందీప్, కౌన్సిలర్ సభ్యులు గౌరవ అతిథులు గా పాల్గొన్నారు. ఈ సందర్భం గా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ, శ్రీ సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ యాజమాన్యం అశోక్ రావు, చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్ సభ్యుల్ని సన్మానించారు. సన్మానించడం పట్లా వారికి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ సన్మానం ద్వారా పట్టణాన్ని ఒక ఆదర్శ వంత మైన పట్టణం గా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మాపై మరింత పెరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆశీస్సు లతో మా మూడో వార్డు ప్రజల అండదండలతో, కౌన్సిలర్ సభ్యుల సహకారం తో నేను రెండవ సారి మున్సిపల్ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించాను. ధన్య వాదాలు తెలియజేశారు. రాజకీయాలనేవి ఎలక్షన్ల వారికె ఉండాలని ఇప్పటి మున్సిపల్ పాలకవర్గం లో బిఆర్ఎస్ , కాంగ్రెస్, బిజెపి ఇండిపెండెంట్ ఇలా అన్ని పార్టీల నుండి గెలుపొందిన సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.. పార్టీల కు అతీతంగా మనందరం పట్టణాన్ని స్వచ్ఛ సిరిసిల్లగా మార్చుతూ ఒక ఆదర్శవంతమైన పురపాలక సంఘంగా తీర్చిదిద్దేలా కలిసి కట్టుగా పనిచేయాలని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని పారదర్శకమైన పాలన పట్టణ అభివృద్ధి ధ్యేయం గా మనం ముందుకు సాగాలని అన్నారు.సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ ఆధ్వర్యం లో మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్ సభ్యులను అర్బన్ బ్యాంక్ చైర్మన్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్ పర్సన్ దార్ల సందీప్, కౌన్సిలర్ సభ్యులు కల్లూరి రేణుక రాజు, ఆడెపు చంద్రకళ ప్రభాకర్, ఆకుల స్వప్న కృష్ణ, దార్నం అరుణ లక్ష్మీనారాయణ, దొంతవేని కళ్యాణి అశోక్ రావు, బోల్గాం వైష్ణవి నాగరాజు, మామిడాల మహేష్, ఎలుక వెంకటేశం, లింగంపల్లి గంగరాజు, బుర్ర మల్లికార్జున్, నెల్లుట్ల నరేష్ , గెంట్యాల శ్యామల శ్రీనివాస్ , బత్తుల రమేష్ , ఊరకొండ లక్ష్మీ రాజు,రిక్కమల్లే రజిత సంపత్ , అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరి ప్రభాకర్ , వివిధ రాజకీయ పార్టీల నాయకులు పుర ప్రముఖులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## చందాపూర్ గ్రామశివారులో నల్లకుంట బోడ కుంట కబ్జా చేసిన అరబిందో రియాల్టీ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి

### హత్నూర మండల్ మాజీ ఎంపిటిసిల పోరం అధ్యక్షులు రాజేందర్. హత్నూర మండల్ఆత్మ కమిటీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి



నర్సాపూర్ : హత్నూర మండల పరిధిలోని చందాపూర్ గ్రామ శివారులో గల నల్లకుంట బోడకుంట పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని హత్నూర మండల మాజీ ఎంపీటీసీల ఫోరంఅధ్యక్షులు రాజేందర్ అన్నారు దౌల్తాబాద్ కాసాల శివారులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమంగా రోడ్డు నిర్మాణం చేసి కుంటలను కబ్జాచేయడంపై ఆయన మండిపడ్డారు. కుంటలు కబ్జా చేసి రోడ్డు నిర్మాణం చేయడంతో నీటి వనరులు కుంటల్లో చేరని పరిస్థితులు నెలకొన్న నాయని ఆయనఆరోపించారు పరిశ్రమల యాజమాన్యాలు ఇష్టానుసారంగా కుంటలు కబ్జా చేసి కేవలం ఉత్పత్తిలో ధ్యేయంగా కుంటలను నామరూపాలు లేకుండా చేయడంతో కనుమరుగయ్యే పరిస్థితులు ఎదురయ్యాయి అన్నారు దీంతో ఆయకట్టు భూములకు నీరు చేరని పరిస్థితులు ఎదురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం విస్మయానికి గురిచేస్తుందని ఆరోపించారు. గతంలో ఇట్టి విషయమై అధికారులకు ఫిర్యాదు చేసిన నామమాత్రం తనిఖీలు చేసి వదిలేసారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి కుంటల కబ్జాకు పాల్పడిన అరబిందో రియాల్టీ పరిశ్రమ ప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అంతేకాకుండా కుంటలు కబ్జాకు గురికాకుండా ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు చూడాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.




## బీడీ కార్మికులకు అన్ని కేటగిరీల చేయూత పథకం ద్వారా జీవనభృతి అమలు చేయాలి

### టి పి బి డబ్ల్యు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) మార్చ్ 23బీ నిర్మల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ ఆధ్వర్యంలో జిల్లా పాలన అధికారి కార్యాలయం ముందు ధర్నా చేసి కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం అయినది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధిని కల్పిస్తున్న బీడీ పరిశ్రమ రోజు రోజు క్షీణించి నిర్వీర్య స్థాయికి దిగజారుతుంది. బీడీ పరిశ్రమలో నెలకు 8, 10 రోజుల పని కల్పిస్తున్నారు. రోజు పని దొరకడం లేదు, కార్మికులను ఆదుకొనుటకై రాష్ట్ర ప్రభుత్వాలు జీవన మృతి కొంతవరకు అమలు చేస్తున్నప్పటికీ జిల్లాలో దాదాపు 20,000 మందికి రావడం లేదని ముఖ్యంగా బీడీ ప్యాకర్స్ నెలసరి ఉద్యోగులకు ఏమాత్రం రావడం లేదని వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం చేయూత పథకం ద్వారా 4000 రూపాయలు జీవనభృతి అమలు చేస్తామని ప్రకటించినప్పటికీ ఆ హామీ హామీగానే మిగిలిపోయిందని నేటికీ అమలుకు పూనుకోవడం లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కొస్తే జీవన భృతి అమలు చేస్తామని అన్నారు. కానీ నేటికీ అమలు కావడం లేదని ఇప్పటికైనా జీవన మృతిని అమలు చేయాలని కార్మికులందరినీ ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం బక్కన్న.ఆర్ రామ లక్ష్మణ్.ఎస్ గంగన్న, కె లక్ష్మి, ఎస్ లక్ష్మి. ఫెరోజ్. గంగాధర్. గంగామణి. నారాయణ. సుశీల. గోదావరి పాల్గొన్నారు.

## క్రీడాకారులు వాలీబాల్ అందజేసిన ఎస్.ఐ. విక్రమ్



వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా మార్చ్ 23 : జడ్చర్ల /నవాబుపేట మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ సమీపంలోని మైదానంలో ప్రతినిత్యం వాలీబాల్ ఆడుతున్న యువకులను ప్రోత్సహించే ఎస్.ఐ విక్రమ్ , చేపట్టారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడంతో పాటు వారు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఉద్దేశంతో, స్వయంగా వెళ్లి వారితో ముచ్చటించి వారికి వాలీబాల్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ విక్రమ్ మాట్లాడుతూ, యువత చదువుతోపాటు కాకుండా క్రీడలలో కూడా రాణిస్తే వారి భవిష్యత్తు మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడా పాల్గొన్నారు.

## ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్డు పనులు పూర్తి



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మార్చి-23 వాయిస్ టుడే : మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సిసి రోడ్ నిర్మాణం చేపడుతున్నట్లు మంచరామి గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి పేర్కొన్నారు. సోమవారం గ్రామంలో ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఐదు లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రజల సౌకర్యార్థం సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, విద్యుత్ దీపాల ఏర్పాటు తదితర కార్యక్రమాలను ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేశారు, గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులతో పాటు చాలా ఉన్నారు.

## ఎమ్మెల్యే విజయ రమణారావు శుభాకాంక్షలు తెలిపిన సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, సీఈవో బూరుగు సంతోష్



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మార్చి-23 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా ఎన్నికైన పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ను సుల్తానాబాద్ ప్రాథమిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ ఎన్ వెంకటేశ్వర్లు, సంఘ కార్యదర్శి బూరుగు సంతోష్ లు ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా విజయ రమణారావుకు బోకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మరెన్నో పదవులు చేపట్టాలని కోరారు..

## విజ్ఞానజ్యోతి మోడల్ పాఠశాలలో ఘనంగా 'స్వయం పరిపాలన దినోత్సవం'

ఝరాసంగం, మార్చి 23: ఝరాసంగం స్థానిక విజ్ఞానజ్యోతి మోడల్ పాఠశాలలో 'స్వయం పరిపాలన దినోత్సవాన్ని' విద్యార్థులు ఒక పండుగలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మరియు ప్రధానోపాధ్యాయులుగా మారి పాఠశాల బాధ్యతలను స్వీకరించారు. తమలోని నాయకత్వ నైపుణ్యాలను మరియు బోధనా సామర్థ్యాన్ని విద్యార్థులు ప్రతిభావంతంగా ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఎం. మహేష్ బాధ్యతలు నిర్వహించగా, ఉపాధ్యాయులుగా సన్నీ, వేణుమాధవ్, రిషికేశ్, వర్షిత్, నారాయణరెడ్డి, వరుణ్ గౌడ్, ఆకాష్, నరేష్, టి. సౌమ్య, జి. శ్రీవాణి, సిహెచ్. నక్షత్ర, సిహెచ్. కీర్తన మరియు ఆయేషా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ నాగన్న, ప్రధానోపాధ్యాయురాలు శ్వేత మరియు ఇతర ఉపాధ్యాయ బృందం హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు పాఠశాల నిర్వహణలో భాగస్వాములు కావడం ద్వారా వారిలో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందుతాయని, అదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## నాలుగవ వార్డులో పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మార్చి-23 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన ప్రగతి తొంభై తొమ్మిది రోజుల ప్రణాళికలో భాగంగా యాక్షన్ ప్లాన్ నాలుగవ వార్డులో పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ బిరుదు రాధాకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని పరిసరాలను శుభ్రపరిచారు. పట్టణ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.



## డయాలసిస్ పేషెంట్లకు త్వరగా సేవలు అందుబాటులోకి తీసుకురావాలి

### ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల...మార్చి 23(వాయిస్ టుడే)చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు నిలిచిపోవడంతో రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై స్పందించిన ( డి సి హెచ్ ఎస్) అనురాగిణి తో కలిసి స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య డయాలసిస్ సెంటర్ మరియు పాలియేటివ్ కేర్ విభాగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పాలియేటివ్ కేర్ విభాగంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కోసం ఉన్నతాధికారులకు ఇప్పటికే నివేదికలు పంపినట్లు అధికారులు వివరించారు. డయాలసిస్ సేవలు అత్యవసరమని పేర్కొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య. డయాలసిస్ పేషెంట్లకు సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని

### నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ పిలుపు



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 23: నిర్మల్ జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సోమవారం రోజున తన స్వగ్రామమైన సారంగాపూర్ మండలం తాంద్ర.జి. గ్రామంలో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మరియు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, నాణ్యమైన విద్యుత్ సరఫరా వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు చేకూరే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అని ఆయన అన్నారు. నిర్మల్ జిల్లాలోని అన్ని గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రవేశ దశకు చేరుకోవడం శుభ సూచకమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు మా జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు గారి కృషితో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్రంలో ఒక ఎకరం ఉన్న రైతులకు రైతు భరోసా 6000 రూపాయలు విడుదల చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రచార రథాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) మార్చ్ 23: నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలకు సంబంధించి జిల్లాలోని రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, రైతులందరూ తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించేలా ఈ ప్రచార రథం ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని వివరించారు. జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా, రైతులు విధిగా తమ పశువులకు టీకాలను వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, పశువైద్య అధికారి బాలిగ్ అహ్మద్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీలో తాజా పరిస్థితిపై మంత్రి జూపల్లి సమీక్ష

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) మార్చ్ 23: నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ఐటీ లో నెలకొన్న పరిస్థితులు విద్యార్థు ల నిరసన లు సెలవుల ప్రకటనపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం హైదరాబాదులో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. క్యాంపస్ లో ప్రస్తుత స్థితిగతులు విద్యార్థుల ఆందోళనకు గల కారణాలను బాసర త్రిబుల్ ఐటీ వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్. ఓ ఎస్డి మురళి దర్శన్ మంత్రికి వివరించారు. శాంతి భద్రతల దృశ్య ముందస్తు జాగ్రత్తగా సెలవులు ప్రకటించాల్సి వచ్చిందని వీసీ గోవర్ధన్ తెలిపారు



Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**